Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 164 | హైదరాబాద్ | గురువారం 07 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# తెలంగాణలో బీజేపీ
# సైలెంట్ ఆపరేషన్
## అధికారమే లక్ష్యంగా వ్యూహాలు

దేశం మొత్తం కషాయ జెండాతో నింపేయాలనే లక్ష్యంతో రాజసూయ యాగం చేసినట్లు ఒక్కో రాష్ట్రాన్ని తన ఖాతాలో వేసుకుంటున్న బీజేపీకి పశ్చిమ బెంగాల్ విజయం మంచి బూస్టింగ్ ఇచ్చింది. మోదీ చర్మిష్మా కొంత తగ్గిందనే భావనలో ఉన్న వారికి ఈ విజయం జోష్‌ను నింపింది. వచ్చే ఎన్నికల్లో గెలవబోయేది తామేనని మోదీ ఈ సభ ద్వారా అధికారికంగా ప్రకటించబోతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయం కేవలం బీజేపీయేనని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే ఈ సభ ప్రధాన ఉద్దేశం.

సికింద్రాబాద్ సభలో సమరశంకం

ప్రతిష్ఠాత్మకంగా మోదీ సభకు ఏర్పాట్లు

రంగంలోకి బీజేపీ సోషల్‌మీడియా సైన్యం

రాజకీయాలను మలుపుతిప్పేలా సభ

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

దేశం మొత్తం కషాయ జెండాతో నింపేయాలనే లక్ష్యంతో రాజసూయ యాగం చేసినట్లు ఒక్కో రాష్ట్రాన్ని తన ఖాతాలో వేసుకుంటున్న బీజేపీకి పశ్చిమ బెంగాల్ విజయం మంచి బూస్టింగ్ ఇచ్చింది. 2014 ఎన్నికలతో మోదీ చర్మిష్మా కొంత తగ్గిందనే భావనలో ఉన్న వారికి ఈ విజయం బీజేపీలో మంచి జోష్‌ను నింపింది. 15 ఏళ్ల కిందట బెంగాల్‌లో నామమాత్రంగా ఉన్న శక్తి, నేడు 207 సీట్లతో అధికారాన్ని కైవసం చేసుకోవడం వెనుక ఉన్న సైలెంట్ ఆపరేషన్ వ్యూహాలను ఇప్పుడు తెలంగాణలో అమలు చేసేందుకు కమలనాథులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న సభ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు శంఖారావం పూరించబోతున్నారు.

### రెట్టింపు ఉత్సాహంతో..

బెంగాల్‌లో మమతా బెనర్జీ వంటి ఉద్దండురాలిని ఓడించడం ద్వారా బీజేపీ శ్రేణుల్లో రెట్టింపు ఉత్సాహం నెలకొంది. అదే తరహాలో తెలంగాణలో ఇప్పటికే ఉన్న ఎనిమిది మంది ఎంపీల బలంతో,




క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని మోదీ–షా ద్వయం భావిస్తోంది. బెంగాల్ గెలవగలిగితే.. తెలంగాణ ఎందుకు సాధ్యం కాదు అనే నినాదంతో బీజేపీ ముందుకు వెళుతోంది. ఈ సభ ద్వారా సుమారు 8,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తూనే, రాజకీయ మార్పుకు మోదీ పిలుపునివ్వనున్నారు.

### ప్రత్యామ్నాయం బీజేపీయే..

వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో గెలవబోయేది తామేనని మోదీ ఈ సభ ద్వారా అధికారికంగా ప్రకటించబోతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయం

- మిగతా 2వ పేజీలో



# భారత్, వియత్నాం మధ్య వ్యూహాత్మక ఒప్పందం

4 ఏళ్లలో 25 బిలియన్ డాలర్ల వాణిజ్యమే లక్ష్యం!

వియత్నాం అధ్యక్షుడితో మోదీ ద్వైపాక్షిక చర్చలు

న్యూఢిల్లీ: ఇరుదేశాల మధ్య వచ్చే నాలుగేళ్లలో 25 బిలియన్ డాలర్ల వార్షిక వాణిజ్యమే లక్ష్యంగా భారత్, వియత్నాం మరో అడుగు ముందుకేశాయి. మూడ్రోజుల భారత పర్యటనలో భాగంగా మంగళవారం ఢిల్లీకి చేరుకున్న వియత్నాం అధ్యక్షుడు టో లామ్ బుధవారం హైదరాబాద్‌హౌస్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరుదేశాల అగ్రనేతలు వాణిజ్యం, రక్షణ, అరుదైన మూలకాలు సహా కీలక రంగాల్లో పరస్పర సహకారంపై ద్వైపాక్షిక చర్చలు జరిపారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ, అరుదైన భూఅయ స్కాంతాలు, ఫార్మాసూటికల్స్, విద్య, బ్యాంకింగ్, సాంస్కృతిక సంబంధాలకు సంబంధించి మొత్తంగా

- మిగతా 2వ పేజీలో



నా కాన్వాయ్ కోసం
# ప్రజలకు ఇబ్బందులొద్దు

డీజీపీకి సీఎం రేవంత్ ఆదేశాలు

విమానాశ్రయానికి వెళుతున్న క్రమంలో ట్రాఫిక్ నిలిచిపోవడంతో సీఎం సీరియస్

మే 06 (ప్రజాతీర్పు)

తన కాన్వాయ్ కోసం సాధారణ ప్రజలకు ఆటంకం కలిగించొద్దంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం డీజీపీని ఆదేశించారు. దిల్లీ పర్యటన నేపథ్యంలో సీఎం శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్తున్న క్రమంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో ఆయన వెంటనే స్పందించారు. బుధవారం ఉదయం 10 గంటల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన ఇంటి నుంచి బయలుదేరారు. గచ్చిబౌలిలోని శిల్పా లేఅవుట్ ఫ్లైఓవర్ పైనుంచి ప్రయాణిస్తున్న క్రమంలో అవతలివైపు సైతం వాహనాలను ఆపివేసిన విషయాన్ని ఆయన గుర్తించారు. తన కాన్వాయ్ వెళ్లే మార్గంలో వాహనాలను ఆపడంతోనే ట్రాఫిక్ రద్దీ నెలకొనగా.. అవతలివైపు సైతం ట్రాఫిక్‌ను ఆపేయడాన్ని తీవ్రంగా పరిగణించారు. తాను సీఎంగా

- మిగతా 2వ పేజీలో



# 'తమిళనాట' సస్పెన్స్ థ్రిల్లర్

గంట గంటకూ మారిన రాజకీయ సమీకరణలు

విజయ్‌కు సీఎం కుర్చీ దక్కకుండా

ద్రవిడ పార్టీల అనూహ్య ఎత్తుగడ !

బద్ధవ్యతిరేక డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పొత్తు !!

అంతా వట్టిమాటలే అంటూ కొట్టేసిన ప్రధాన పార్టీలు

చెన్నై: వందకు పైగా స్థానాల్లో గెలిచిన టీవీకే చీఫ్ విజయ్ మరో డజనుమంది ఎమ్మెల్యేల మద్దతుతో ఖచ్చితంగా సీఎం కుర్చీపై కూర్చుంటారని అంతా భావిస్తున్న వేళ తమిళనాట పెను సంచలనాల పర్వానికి తెరలేచింది. గంట గంటకూ ఊహించని మలుపులతో అధికార పీఠం చివరికి ఎవరి పరమవుతుందో ఎవరూ చెప్పలేని అనూహ్య పరిస్థితి ఏర్పడింది. కలలో కూడా ఊహించనట్లుగా బద్ధ వ్యతిరేక డీఎంకే, అన్నాడీఎంకేలు ఏకమైపోయి సీఎం కుర్చీని తన్నుకుపోతాయన్న వార్త ఇప్పుడు యావత్ తమిళనాట సంచలనం సృష్టిస్తోంది. బయటి ఎమ్మెల్యేల మద్దతుతో ఎలాగోలా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయొచ్చని

- మిగతా 2వ పేజీలో

# సిటీలో కొత్తగా 3 ఎంఎంటీఎస్ స్టేషన్లు

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

హైదరాబాద్ మహానగరంలో ఎంఎంటీఎస్ రెండో దశ విస్తరణలో భాగంగా ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాల ప్రజల నుంచి వస్తున్న విన్నపాలను పరిగణనలోకి తీసుకుని 3 కొత్త ఎంఎంటీఎస్ స్టేషన్లు ని ర్మించాలని దక్షిణ మధ్య రైల్వే భావిస్తోంది. లయోలా కాలేజీ, ఆనంద్‌బాగ్, మౌలాలీ వద్ద మూడు కొత్త

- మిగతా 2వ పేజీలో




# మెట్రో ఫేజ్–2కు ఆమోదం తెలపండి

## ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం భాగస్వామిగా ఉండాలి

ఎయిర్‌పోర్ట్–ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్–3 కింద చేపట్టండి

ఇప్పటికే డీపీఆర్ సమర్పించామని వెల్లడి.. కేంద్రమంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి



న్యూఢిల్లీ: హైదరాబాద్ మెట్రో ఫేజ్––2కు ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్––2 సమగ్ర ప్రణాళికను రూపొందించి ఇప్పటికే డీపీఆర్‌ను సమర్పించినట్లు తెలిపారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సీఎం సమావేశమయ్యారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్–2, ఫేజ్–3పై చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ లో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను విస్తరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఫేజ్–2, ఫేజ్–3 విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశంతో మెట్రో ఫేజ్–1ను ఎల్అండ్‌టీ ఎంఆర్‌హెచ్ఎల్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని వివరించారు. ఈ నేపథ్యంలో ఫేజ్–2ను భారత ప్రభుత్వం–తెలంగాణ రాష్ట్ర

- మిగతా 2వ పేజీలో

# భారత్, వియత్నాం మధ్య వ్యూహాత్మక ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

13 ఒప్పందాలపై సంతకాలుచేశారు. దక్షిణ చైనా సముద్రంపై చైనా ఆధిపత్యం పెరగడంతో ఇండో--పసిఫిక్‌లో మారుతున్న పరిణామాలపై ఇరుదేశాధినేతలు చర్చించుకున్నారు. ప్రాంతీయ శాంతి, సుస్థిరతకు కట్టుబడి ఉన్నామని నేతలు పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడారు. "దశాబ్దకాలం క్రితమే ఆసియాన్ కూటమి నుంచి భారత్‌కు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామిగా మారిన తొలి దేశం వియత్నాం. ఈ పదేళ్లలో మన రెండు దేశాల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతమయ్యాయి. అవి ఇప్పుడు విస్తృతస్థాయి సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి ఎదిగాయి. భవిష్యత్తులో ఈ బంధాన్ని సమున్నత శిఖరాలకు చేరుద్దాం. సాంస్కృతిక సంబంధాలు మొదలు అనుసంధానత, సామర్థ్యం పెంపు, భద్రత, సుస్థిరాభివృద్ధి, సరఫరా గొలుసుల పటిష్టత దాకా ప్రతిరంగంలో సమన్వయం పెంచుకుంటూ సమున్నత స్థాయికి ఎదుగుదాం. 2030 ఏడాదినాటికి 25 బిలియన్ డాలర్ల వార్షిక వాణిజ్య సామర్థ్యం సాధిద్దాం"అని మోదీ అన్నారు.

### మా ద్రాక్ష రుచి చూస్తారు..

"ఇకపై భారతీయ ఔషధాలు వియత్నాంవాసులకూ అందుబాటులోకి వస్తాయి. భారతీయ వ్యవసాయ ఉత్పత్తులు, మత్స్య ఉత్పత్తులు, పశుసంబంధ ఉత్పత్తులు ఇప్పుడు వియత్నాం ప్రజలకు చవగ్గా దొరకనున్నాయి. భారతీయ ద్రాక్ష, దానిమ్మ రుచిని త్వరలోనే వియత్నాంవాసులు రుచి చూడబోతున్నారు. ఇండియా--ఆసియాన్ వాణిజ్య ఒప్పందాన్ని ఈ ఏడాది చివరికల్లా నవీకరిస్తాం. అరుదైన మూలకాలు, భూఅయస్కాంతాలు మొదలు ఇంధనరంగంలో సహకాం ద్వారా కీలక వాణిజ్యం, పెట్టు బడుల్లో సరస్పర సహకారాన్ని మరింత పెంపొందిస్తాం. ఇరుదేశాల కేంద్ర బ్యాంకుల మధ్య సహకారాన్ని పెంచుతాం. ఇండియాలో అమలవుతున్న యూపీఐ పేమెంట్ వ్యవస్థను, వియత్నాంలోని పాస్ట్ పేమెంట్ సిస్టమ్‌తో అనుసంధానిస్తాం. ఇరు దేశాల రాష్ట్రాల మధ్య, నగరాల మధ్య సైతం అనుసంధానం రెట్టింపుకానుంది"అని మోదీ అన్నారు.

## సిటీలో కొత్తగా 3 ఎంఎంటీఎస్ స్టేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

ఎంఎంటీఎస్ స్టేషన్లను నిర్మించాలని దక్షిణ మధ్య రైల్వే దీనికి సంబంధించిన సమగ్ర నివేదికను రైల్వే బోర్డు ఆమోదం కోసం పంపింది. త్వరలోనే గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశం ఉంది. ఈ స్టేషన్ల నిర్మాణం పూర్తయితే కనుక సిటీలో ఈ ప్రాంతాల నుంచి వెళ్లే వారికి ట్రాఫిక్ కష్టాల నుంచి భారీ ఊరట కలగనుంది. సిటీ సబర్బన్ ప్రాంతాల్లో ప్రతి 2 కిలోమీటర్లకు ఒక ఎంఎంటీఎస్ స్టేషన్ ఉండాలి. కానీ ప్రస్తుతం చర్లపల్లి నుండి నేరేడ్‌మెట్ వరకు ఒక్క స్టేషన్ కూడా లేదు. దీనివల్ల మల్కాజిగిరి చుట్టుపక్కల ప్రజలు చర్లపల్లి లేదా నిజామాబాద్ వైపు వెళ్లే రైళ్లు ఎక్కాలంటే చాలా దూరం వెళ్లాల్సి వస్తోంది. ఆనంద్‌బాగ్‌లో కొత్త స్టేషన్ అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత వాసుల దశాబ్దాల కల నెరవేరుతుంది. ఘట్‌కేసర్– సనత్‌నగర్ మధ్య ఎంఎంటీఎస్ రైళ్ల రాకపోకలు కొనసాగుతున్న క్రమంలో ఈ స్టేషన్ అవసరం ఉంటుంది. లయోలా కాలేజీ సమీపంలో స్టేషన్ నిర్మిస్తే వేలాది మంది విద్యార్థులకు, స్థానికులకు రవాణా కష్టాలు తీరతాయి. వాస్తవానికి పదేళ్ల క్రితమే ఈ మార్గంలో 6 కొత్త స్టేషన్ల ప్రతిపాదన ఉన్నాయి. ఇటీవల రైల్వే అధికారులు క్షేత్రస్థాయిలో లెవెల్ క్రాసింగ్‌ను పరిశీలించి స్టేషన్ల నిర్మాణం సాధ్యమేనని తేల్చడంతో రైల్వే శాఖకు ప్రతిపాదనలో దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. మౌలాలీలోని రైల్వే క్వార్టర్స్ వద్ద జనాభా బాగానే ఉంటుంది. వేల కుటుంబాలు ఆ ప్రాంతంలో నివసిస్తున్నాయి. ఇక్కడ ఒక స్టేషన్ నిర్మించడం ద్వారా రైల్వే ఉద్యోగుల కుటుంబాలే కాకుండా, చుట్టుపక్కల కాలనీల ప్రజలకు ఎంఎంటీఎస్ సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇది భవిష్యత్తులో రైల్వే హబ్‌గా మారుతున్న చర్లపల్లి టెర్మినల్‌కు అనుసంధానంగా పని చేస్తుంది.

## మెట్రో ఫేజ్-2కు ఆమోదం తెలపండి

ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ –భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్–3గా చేపట్టాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దీనికి సంబంధించిన డీపీఆర్‌ను కూడా ఇప్పటికే సమర్పించామని తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్వీఎస్ రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్‌కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### కేరళలో మోదీ, అమిత్‌షాలను ఓడించాం: సీఎం

### వాళ్లకు ఒక్క సీటే దక్కింది

తాజాగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా కేరళలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం మధ్యాహ్నం ఢిల్లీకి వచ్చిన ఆయన విమానాశ్రయంలో విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు స్పందించారు. 'కేరళలో కాంగ్రెస్ విజయం సాధించింది. అక్కడ రాహుల్, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గేలు నరేంద్ర మోదీ, అమిత్‌షాలను ఓడించారు. వాళ్లకు అక్కడ ఒక్క స్థానం మాత్రమే దక్కింది. అదీ వాళ్ల పనితీరు..'అంటూ ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు.

## సువేందు పీఏ దారుణ హత్య..

### పశ్చిమ బెంగాల్‌లో ఉద్రిక్తత



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల అనంతర హింసతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుత ప్రతిపక్ష నేత, ముఖ్యమంత్రి రేసులో ముందు వరుసలో ఉన్న సువేందు అధికారి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) చంద్రనాథ్ రథ్ బుధవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని మధ్యమ్‌గ్రామ్‌లో గుర్తు తెలియని దుండగులు అతి దగ్గరి నుంచి ఆయనపై కాల్పులు జరిపారు. నడి రోడ్డుపై అందరూ చూస్తుండగానే ఆయనమీద కాల్పులు జరిగాయి. బుల్లెట్ గాయాలైన ఆయనను వెంటనే సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందారు. చంద్రనాథ్ సువేందుకు ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ఘటన జరిగిన వెంటనే పోలీసు బలగాలు భారీగా అక్కడకు చేరుకున్నాయి. దర్యాప్తు ప్రారంభించాయి. నిందితుల కోసం గాలిస్తున్నాయి. కాల్పులకు కారణాలు వెంటనే తెలియరాలేదు. కోల్‌కతాలోని మార్కెట్లో మాంసం దుకాణాలను బుల్డోజర్లతో కొందరు దుండగులు తొలగించారు. ఇది భాజపా కార్యకర్తల పనేనని తృణమూల్ ఆరోపించింది. అయితే తృణమూల్ కార్యకర్తలే తమ పార్టీ జెండాలతో ఈ చర్యకు పాల్పడ్డారని భాజపా ఎదురు దాడి చేసింది. కోల్‌కతాలో హింసాత్మక చర్యలకు పాల్పడుతున్న 80 మందిని అరెస్టు చేశామని పోలీస్ కమిషనర్ అజయ్ కుమార్ నంద్ తెలిపారు. మరోవైపు ఈ నెల 9న కొత్త ప్రభుత్వం కొలువుదీరడానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఎన్డీయే నేతలు హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి ఎవరనేది ఇంకా నిర్ణయించకపోయినా ప్రస్తుత ప్రతిపక్ష నేత సువేందు అధికారి ముందు వరుసలో ఉన్నారు. తృణమూల్ కొత్త ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు మమత నివాసంలో సమావేశమయ్యారు. భాజపా ఎన్నికలను లూటీ చేసిందని ఈ సందర్భంగా మమత ఆరోపించారు. దీనిపై పార్టీ సుప్రీం కోర్టుకు వెళ్లనుందని చెప్పారు.

# తమిళనాట సస్పెన్స్ థ్రిల్లర్

(మొదటి పేజీ తరువాయి)



గవర్నర్‌ను కలిసిన విజయ్‌కు ఊహించని పరిణామాలు ఒకదాని వెంట మరోటి వచ్చిపడి ఊపిరాడనివ్వట్లేవు. అధికారమే పరమావధిగా మీ రెండు పార్టీలు పొత్తు పెట్టుకోబోతున్నాయా అన్న ప్రశ్నకు డీఎంకే, అన్నాడీఎంకేలు 'లేదు'అనే సమాధానిస్తున్నాయి. కానీ రహస్యంగా రెండు పార్టీల మధ్య విస్తతస్థాయిలో మంతనాలు జరుగుతున్నాయని తమిళనాడు మీడియాలో వార్తలు షికార్లుచేస్తున్నాయి. డీఎంకే, అన్నాడీఎంకే ఉమ్మడిగా వచ్చి ప్రభుత్వం ఏర్పాటుచేస్తామంటే గవర్నర్ అర్లేకర్ సరేనంటారా లేదంటే అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకే పార్టీకే తొలి ప్రాధాన్యత ఇస్తానంటారా? అనే విషయంలో ఎలాంటి స్పష్టత లేదు. ఇలాంటి సందిగ్ధావస్థలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవచ్చు అనే అంశంపై స్పష్టత కోసం న్యాయ నిపుణులతో గవర్నర్ సమావేశమయ్యారు. న్యాయ నిపుణులను లోక్ భవన్‌కు పిలిపించి, సుదీర్ఘంగా చర్చలు జరపడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాత్రి పదిన్నరగంటలదాకా ఈ సమావేశం జరిగినట్లు తెలుస్తోంది.

### ద్రవిడ పార్టీల మధ్య కుదరని సయోధ్య!

విజయ్ పార్టీకి అధికారం దక్కకుండా చేయడమే లక్ష్యంగా ద్రవిడ పార్టీలు రహస్య చర్చలు జరిపాయని మీడియాలో వార్తలొచ్చాయి. డీఎంకే, అన్నాడీఎంకే ప్రతి నిధుల బృందాలు లోతైన చర్చలు జరిపాయని తెలుస్తోంది. తాము ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని అన్నాడీఎంకే ఆఫర్ చేయగా అందుకు డీఎంకే సమ్మతి తెలిపిందని, కానీ బయటి నుంచి మద్దతు ఇస్తామని డీఎంకే వెల్లడించినట్లు వార్తలొచ్చాయి. ప్రభుత్వంలో చేరితే ఎంకే స్టాలిన్ తనయుడు ఉదయనిధికి ఉపముఖ్యమంత్రి పదవి ఇస్తామని అన్నాడీఎంకే ఆఫర్‌చేసినట్లు తెలుస్తోంది. అందుకే ససేమిరా ఒప్పుకోబోమని, తప్పదనుకుంటే ప్రతిపక్షంలోనే కూర్చుంటామని డీఎంకే తెగేసి చెప్పడంతో అర్ధంతరంగా చర్చలు ముగిశాయని వార్తలొచ్చాయి.

### 118 మంది మద్దతుతో వస్తే చూస్తాం: గవర్నర్

అంతకుముందు బుధవారం ఉదయం నుంచి తమిళనాట పలు నాటకీయ పరిణామాలు సంభవించాయి. మంగళవారం రాత్రే మీకు మద్దతిస్తామని కాంగ్రెస్ ప్రకటించిన నేపథ్యంలో ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల పేర్లను జతచేసి టీవీకే చీఫ్ విజయ్ తన కీలక పార్టీ నేతలతో కలిసి బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు లోక్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను కలిశారు. విజయ్ వెంట టీవీకే ముఖ్యనేతలు బస్సీ ఎన్ ఆనంద్, ఆధవ్ అర్జున, కేఏ సెంగొట్టయాన్, సీటీ నిర్మల్‌కుమార్ తదితరలు ఉన్నారు. టీవీకే పార్టీలో 108 మంది ఎమ్మెల్యేలున్నా విజయ్ రెండుచోట్ల గెలవడంతో ఆ సంఖ్య 107కు తగ్గింది. వీళ్లకు కాంగ్రెస్‌లోని ఐదుగురి పేర్లను జతచేసి మొత్తం 112 పేర్లజాబితాను గవర్నర్‌కు విజయ్ సమరి?పంచి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. అందుకు గవర్నర్ సమ్మతి తెలపలేదు. 118 మంది ఎమ్మెల్యేలతో స్పష్టమైన మెజార్టీ వచ్చాక తిరిగి తన వద్దకు రావాలని విజయ్‌కు గవర్నర్ సూచించారని విశ్వసనీయ వర్గాలు వెల్లడించారు. దీంతో నిరాశతో విజయ్ వెనుతిరిగారు.

### మొదలైన మలుపుల పర్వం

ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌ను గవర్నర్ ఆహ్వానించ లేదన్న వార్త తెలీగానే అప్పటిదాకా ప్రమాణస్వీకారం కోసం స్టేడియంలో జరుగుతున్న సన్నాహక ఏర్పాట్లు హఠాత్తుగా ఆగిపోయాయి. అయితే కాంగ్రెస్‌కుతోడుగా అన్నాడీఎంకే సైతం టీవీకేకు మద్దతు పలకనుందనే వార్త వెనువెంటనే చక్కర్లు కొట్టింది. దీనిని అన్నాడీఎంకే కొట్టిపారేసింది. "ఇది పూర్తిగా అబద్ధం. ఏ రకంగా చూసినా మేం విజయ్ పార్టీకి మద్దతు ఇవ్వబోం. పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె.పళనిస్వామి ఆదేశానుసారమే మా 47 మంది ఎమ్మెల్యేలు నడుచుకుంటారు"అని పార్టీ డెప్యూటీ జనరల్ సెక్రటరీ కేపీ మునుస్వామి స్పష్టంచేశారు. తాము సైతం డీఎంకే కూటమికే మద్దతు ఇస్తామని సీపీఐ(ఎం), సీపీఐ, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్(ఐయూఎంఎల్) ఎమ్మెల్యేలు బుధవారం స్పష్టంచేశారు. అంతకుముందు సీపీఐ(ఎం), సీపీఐ, ఐయూఎంఎల్ ఎమ్మెల్యేలు డీఎంకే ప్రధాన కార్యాలయానికి వెళ్లి స్టాలిన్‌ను కలిశారు. మీ వెంటే ఉంటామని మాటిచ్చారు. అయితే గురువారం సమావేశమై టీవీకే పార్టీకి మద్దతు ఇవ్వాలా వద్దా అనే దానిపై తుది నిర్ణయం తీసుకుంటామని డీఎంకే మిత్రపక్షమైన విదుథలై ఛిరుథైగల్ కట్చి(వీసీకే) చీఫ్ థోల్ తిరుమవాలన్ ప్రకటించారు. "మద్దతు ఇవ్వాలని విజయ్ మమ్మల్ని కోరారు. పార్టీ ముఖ్యులతో మాట్లాడాక ఏ విషయమైనా చెప్పగలను"అని తిరుమవాలన్ వ్యాఖ్యానించారు. వీసీకేకు ఇద్దరు ఎమ్మెల్యేలే ఉన్నారు.

# తెలంగాణలో బీజేపీ సైలెంట్ ఆపరేషన్

(మొదటి పేజీ తరువాయి)

కేవలం బీజేపీయేనని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే ఈ సభ ప్రధాన ఉద్దేశం. ఇప్పటికే రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, కేంద్ర మంత్రి బండి సంజయ్ వంటి నేతలు టీమ్ మోదీ పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. వికసిత్ తెలంగాణ నినాదంతోతో ఇప్పటికే ప్రజల్లోకి వెళ్లిన పార్టీ, ఇప్పుడు మోదీ సభతో పీక్ స్టేజ్‌కు చేరుకోవాలని చూస్తోంది.

### సైలెంట్ ఆపరేషన్

బెంగాల్‌లో ఎలాగైతే కిందిస్థాయి ఓటర్లను మచ్చిక చేసుకున్నారో, తెలంగాణలోనూ అదే తరహా సైలెంట్ ఆపరేషన్ ప్రారంభమైంది. ఇతర పార్టీల అసంతృప్త నేతలను చేర్చుకోవడం, కుల సమీకరణలను సరిదిద్దడం, కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్ వంటి వాటిని ఇంటింటికీ తీసుకెళ్లడం ద్వారా ఓటు బ్యాంకును పటిష్టం చేయాలని భావిస్తున్నారు. ముఖ్యంగా యువత, మహిళా ఓటర్లను టార్గెట్ చేస్తూ బీజేపీ సోషల్ మీడియా సైన్యం రంగంలోకి దిగింది. బీజేపీ అంచనా ప్రకారం, దక్షిణ భారతదేశంలో కర్ణాటక తర్వాత పార్టీకి అత్యంత అనుకూలమైన రాష్ట్రం తెలంగాణ. ఇక్కడ ఇప్పటికే బలమైన ఓటు శాతం ఉండటం, నాయకత్వం చురుగ్గా ఉండటం వల్ల కొంచెం కష్టపడితే అధికారం సాధ్యమని అమిత్ షా బృందం లెక్కలు వేస్తోంది. బెంగాల్ విజయం అందించిన ఊపుతో, తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు ఆవశ్యకతను మోదీ తన ప్రసంగంలో నొక్కి చెప్పనున్నారు.

### రాజకీయాల్లో కొత్త మలుపు!

మోదీ మే 10 పర్యటన కేవలం అభివృద్ధి పనుల ప్రారంభానికే పరిమితం కాదు. ఇది తెలంగాణ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే ఒక భారీ బహిరంగ సభ. బెంగాల్ ఓటమితో ప్రతిపక్ష ఇండియా కూటమి నైతిక దెబ్బ తిన్న తరుణంలో, ఆ గ్యాప్‌ను క్యాష్ చేసుకోవాలని బీజేపీ చూస్తోంది. పరేడ్ గ్రౌండ్స్ గర్జన తర్వాత తెలంగాణ రాజకీయాలు మరోసారి త్రిముఖ పోరు నుంచి బిజెపి వర్సెస్ అదర్స్ గా మారే అవకాశం కనిపిస్తోంది.

### భారత్ స్టాక్స్‌లో పెట్టుబడులకు

# ప్రవాసుల ఆసక్తి

**27% రెమిటెన్స్‌లు సంపద సృష్టికే**

**కుటుంబ అవసరాలకు 26 శాతం**

**22 శాతం రిటైర్మెంట్ ప్రణాళికలకు**

**ఈక్విరస్ వెల్త్ సర్వేలో వెల్లడి**

న్యూఢిల్లీ: గల్ఫ్ దేశాల్లోని ప్రవాస భారతీయులు స్వదేశానికి పంపిస్తున్న నిధుల్లో (రెమిటెన్స్‌లు) స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. సంపాదనలో మిగులు నిధులను మాతృదేశానికి పంపడాన్ని ఒక తప్పనిసరి బాధ్యతగా వారి ఇప్పుడు చూడడం లేదు. వ్యూహాత్మకంగా సంపద సృష్టించుకోవాలన్న ప్రణాళికతో స్వదేశంలో పెట్టుబడులు పెడుతున్నారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ఎన్ఆర్ఐలు పెట్టుబడుల దృష్టితో మాతృదేశానికి నిధులు పంపిస్తున్నట్టు ఈక్విరస్ వెల్త్ సర్వే నివేదిక వెల్లడించింది. గల్ఫ్ ప్రాంతంలోని (జీసీసీ) 8,300 మంది ఎన్ఆర్ఐల అభిప్రాయాల ఆధారంగా ఈక్విరస్ ఈ వివరాలు విడుదల చేసింది. దీని ప్రకారం.. గల్ఫ్ ప్రాంత ఎన్ఆర్ఐలకు సంపద సృష్టి కేంద్రంగా భారత్ స్థానం స్థిరపడుతోంది. అక్కడి వారు భారత్‌కు పంపిస్తున్న నిధుల్లో సగం పెట్టుబడులు, రిటైర్మెంట్ ప్రణాళికల కోసమే ఉంటున్నాయి. జీసీసీ దేశాల ఎన్ఆర్ఐలు భారత్‌కు పంపిస్తున్న మొత్తం నిధుల్లో 27 శాతం పెట్టుబడుల కోసం ఉద్దేశించినవే. ఆ తర్వాత 22 శాతం రెమిటెన్స్‌లు రిటైర్మెంట్ ప్రణాళిక కోసం ఉంటున్నాయి. ఇక 26 శాతం మేర నిధులు భారత్‌లోని తమ కుటుంబాల జీవన అవసరాల కోసం పంపిస్తున్నారు. ప్రవాస భారతీయుల పెట్టుబడి ధోరణిలోనూ స్పష్టమైన మార్పు కనిపిస్తోంది.

# భారత జీడీపీ వృద్ధి 6.6 శాతమే

- 2026-27లో నెమ్మదించొచ్చు
- వికసిత్ భారత్ లక్ష్యానికి సంస్కరణలే కీలకం
- ఎస్ అండ్ పీ గ్లోబల్ నివేదిక

దిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026–27)లో భారత జీడీపీ వృద్ధి రేటు 6.6 శాతానికి నెమ్మదించొచ్చని ఎస్ అండ్ పీ గ్లోబల్ పేర్కొంది. ఇంతకు ముందు జీడీపీ వృద్ధిని 7.1 శాతంగా సంస్థ అంచనా వేసింది. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇంధన, ఆహార భద్రత రంగాల్లో సంస్కరణలు అత్యంత కీలకమని తెలిపింది. 'ఇండియా ఫార్వర్డ్' పేరిట ఎస్ అండ్ పీ గ్లోబల్, క్రిసిల్ సంయుక్త నివేదికను వెలువరించాయి. ఇంధన సరఫరాలో అంతరాయాలు, పెరుగుతున్న చమురు–గ్యాస్ ధరలు, రూపాయి విలువలో హెచ్చుతగ్గుల వల్ల భారత్ తీవ్రమైన ఆర్థిక ఒత్తిళ్లను ఎదుర్కొంటోందని క్రిసిల్ ముఖ్య ఆర్థికవేత్త ధర్మకీర్తి జోషి తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభం ఇదే విధంగా కొనసాగితే శీతాకాలపు పంటలకు ఎరువుల కొరత ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇటీవల కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల (ఎఫ్‌టీఏలు) ప్రయోజనాలను పొందాలంటే, భారత్ తన పోటీతత్వాన్ని పెంచుకోవడానికి మరిన్ని సంస్కరణలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను స్థిరంగా ఉంచడం వల్ల వినియోగదారులపై నేరుగా ప్రభావం పడనప్పటికీ, దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు పెరగడం వల్ల టోకు ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉంది. ఇంధన సరఫరాలో ఆటంకాలు ఎదురైనప్పుడు వాడుకోవడానికి వీలుగా ఒక సమగ్రమైన 'ఎనర్జీ స్టోరేజ్ పాలసీ'ని రూపొందించుకోవాలని సూచించింది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి, భారత వృద్ధిపై కొంత ప్రభావం చూపుతోంది. దీర్ఘకాలిక లక్ష్యాల కోసం అంతర్గత సంస్కరణలు కొనసాగించాలని నివేదిక స్పష్టం చేసింది.

### 2026–27లో 0.6% తగ్గొచ్చు: ఏడీబీ

పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026–27)లో భారత జీడీపీ వృద్ధి 0.6 శాతం మేర తగ్గి 6.3 శాతానికి పరిమితమయ్యే అవకాశం ఉందని ఏడీబీ ముఖ్య ఆర్థికవేత్త ఆల్బర్ట్ పార్క్ అంచనా వేశారు. చమురు, గ్యాస్ దిగుమతులపై భారత్ అధికంగా ఆధారపడినందున.. ద్రవ్యోల్బణం గణనీయంగా పెరగొచ్చని తెలిపారు. 2026–27లో ద్రవ్యోల్బణం 2.4 శాతం మేర పెరిగి 6.9 శాతానికి చేరుతుందని పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పార్క్ చెప్పారు. అయితే వచ్చే ఏడాది వృద్ధిపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడబోదని, ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకుంటుందని తెలిపారు. 2020 నుంచి అత్యంత వేగంగా పుంజుకుంటున్న దిగ్గజ వర్ధమాన ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతోందని మూడీస్ రేటింగ్స్ తెలిపింది. విదేశీ మారకపు నిల్వలు గణనీయ స్థాయిలో ఉండటంతో... కరెన్సీ ఒడుదొడుకులు, అంతర్జాతీయ అనిశ్చితులను తట్టుకునేందుకు తోడ్పడుతున్నాయని పేర్కొంది. పరపతి విధాన నిర్ణయాలపై స్పష్టత, ద్రవ్యోల్బణ అంచనాలు స్థిరంగా ఉండటం, అవసరమైనప్పుడల్లా మారకపు రేట్లను సర్దుబాటు చేసుకోగలగడం వంటి కారణాల వల్ల భవిష్యత్ కుదుపులను సమర్థంగా ఎదుర్కొనే స్థితిలో భారత్ ఉందని పేర్కొంది. అయితే అధిక రుణ భారం, ద్రవ్యలోటు వల్ల వెంటవెంటనే కుదుపులు ఎదురైనప్పుడు ప్రతిస్పందించే అవకాశాలు పరిమితంగా ఉంటాయని వివరించింది.

# నా కాన్వాయ్ కోసం ప్రజలకు ఇబ్బందులొద్దు

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్లలోనే తన కాన్వాయ్ గురించి సాధారణ ప్రజల రాకపోకలను ఎక్కువసేపు ఆపి ఇబ్బందులకు గురిచేయొద్దని ఆదేశించారు. ఇతర వాహనదారుల ఇబ్బందుల్ని వీలైనంతమేర తగ్గించేలా ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. దీనికితోడు కొద్దిరోజుల క్రితం బాహ్యవలయ రహదారిపై సీఎం కాన్వాయ్ ప్రయాణించిన సమయంలో రాకపోకల్ని నియంత్రించడంతో వాహనదారులు ట్రాఫిక్ పోలీసులతో వాగ్వాదానికి దిగడం.. ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే బుధవారం తన కాన్వాయ్ మార్గంలో కాకుండా అవతలివైపు సైతం వాహనాల్ని నిలిపివేయడంతో సీఎం అసహనానికి గురయ్యారు. వెంటనే డీజీపీ సీవీ ఆనంద్‌కు ఫోన్‌చేసి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. తన కాన్వాయ్ కోసం సాధారణ ప్రజలను గంటల తరబడి రోడ్లపై నిలపవద్దని.. అలాంటి చర్యలు పునరావృతమైతే సంబంధిత అధికారులపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### తక్షణమే స్పందించిన డీజీపీ..

సీఎం ఆదేశాల నేపథ్యంలో డీజీపీ రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యపై సీఎం పదేపదే మాట్లాడాల్సి రావడం సమస్య తీవ్రతను తెలియజేస్తోందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి



అధికారులు ఈ విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించాలని ఆదేశించారు. సీఎం కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయకుండా సింగిల్‌లైన్‌గా విభజించి వాహనాలను పంపించేలా ప్రణాళికలు రూపొందించాలని.. రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముంటే ముందే ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. విమానాశ్రయ పరిసర ప్రాంతాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా.. రానున్న వర్షాకాలం దృష్ట్యా నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ జాంలు కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో ఉండి సత్వర నిర్ణయాలు తీసుకోవడం ద్వారా సిబ్బందిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలన్నారు. అలాగే ఓఆర్‌ఆర్‌పై అక్రమ పార్కింగ్ లేకుండా చూడాలని.. ఐఎస్‌డబ్ల్యూ, సీఎస్‌డబ్ల్యూ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ట్రాఫిక్ నియంత్రణలో శాంతిభద్రతల విభాగం అధికారులనూ భాగస్వాములను చేయాలని స్పష్టం చేశారు.

### త్వరలో ట్రాఫిక్ బ్యూరో..

తెలంగాణ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సరికొత్త బ్యూరో అందుబాటులోకి రాబోతోంది. ఇప్పటికే మాదకద్రవ్యాల నియంత్రణకు యాంటీ నార్కొటిక్స్ బ్యూరో(ఈగల్), సైబర్ నేరాలను నియంత్రించేందుకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ)లను ఏర్పాటుచేసిన మాదిరిగానే ట్రాఫిక్ క్రమబద్ధీకరణకూ బ్యూరో ఏర్పాటు కానుంది. ఈ విషయంపై డీజీపీ సీవీ ఆనంద్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించడంలో నిమగ్నం కాగా.. బుధవారం సీఎం తన కాన్వాయ్ విషయమై ఆదేశాలిచ్చిన సంఘటనతో ట్రాఫిక్ బ్యూరో ఏర్పాటు ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. ఈక్రమంలోనే డీజీపీ పోలీస్ ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించడంతోపాటు ట్రాఫిక్ సాఫీగా సాగిపోయేలా పర్యవేక్షించేందుకు త్వరలోనే బ్యూరోను ఏర్పాటుచేయాలనే నిర్ణయానికి వచ్చారు. అదనపు డీజీపీ హోదా అధికారి నేతృత్వంలో ఈ బ్యూరోను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. మరో నెల రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో అప్పటిలోగా బ్యూరో కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను పెంచాలి

- రైస్ మిల్లుల్లో ధాన్యం వేగంగా అన్ లోడింగ్ చేయాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**బోయినపల్లి/వేములవాడ, సిరిసిల్ల స్టాపర్ మే 06 (ప్రజాతీర్పు)**

జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను పెంచాలని కాంట్రాక్టర్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామం, వేములవాడ అర్బన్ మండలం అనుపురంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారు? రైస్ మిల్లులకు ఎంత తరలించారు? తదితర విషయాలపై ఆరా తీశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకానికి అనుగుణంగా లారీలు సమకూర్చాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. రైతులకు వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉందని, ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు.

**హమాలీల సంఖ్య పెంచాలి**

బోయినపల్లి మండలం జగ్గారావుపల్లి గ్రామంలోని సుహాస్ రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం నిలువలు, అన్ లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైస్ మిల్లర్లు హమాలీల సంఖ్య వెంటనే పెంచాలని, కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వేగంగా అన్ లోడింగ్ వేగంగా చేయించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఆన్లైన్ ఎంట్రీని పూర్తి చేయాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరించిన రైతుల ఖాతాల్లో డబ్బులు వేగంగా జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. లారీల ట్రాన్స్పోర్ట్ లు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి అనుగుణంగా వాహనాలను సమకూర్చాలని ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎల్ బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ షరీఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ గాంధారి మైసమ్మ దేవస్థానం లో ధ్వజస్తంభం ప్రతిష్టాపన

### ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 6**

మంచిర్యాల జిల్లా క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో గల బొక్కలగుట్ట శ్రీ శ్రీ శ్రీ గాంధారి మైసమ్మ దేవస్థానంలో నూతన ధ్వజస్తంభం ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎరుకల సుందర్ రావు, సబ్బని అరుణ్, తదితరులు పాల్గొన్నారు.




## మంథనిలో టాస్క్ ఏవిజిసి కృత్రిమ మేధస్సు ప్రతిభా కేంద్రాల ప్రారంభం

**మంథని, మే 06 (ప్రజాతీర్పు)**

గ్రామీణ యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు అందించాలనే లక్ష్యంతో మంథనిలో టాస్క్--ఏవిజిసి, కృత్రిమ మేధస్సు కేంద్రం, టాస్క్--సీట్రిఎల్ఎస్ ప్రతిభా కేంద్రం ప్రారంభోత్సవం ఘనంగా జరిగినది. కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కలిసి పాల్గొని కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు అనిమేషన్, దృశ్య ప్రభావాలు, గేమింగ్, కామిక్స్, కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక రంగాల్లో శిక్షణ పొందితే యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు సిద్ధమవుతాయని తెలిపారు. గ్రామీణ విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకునే వేదికగా ఈ కేంద్రాలు నిలుస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ నైపుణ్య, జ్ఞాన అకాడమీ మరియు సీట్రిఎల్ఎస్ డేటా సెంటర్లు సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ ప్రతిభా కేంద్రం ద్వారా పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణ అందుతుందని వివరించారు. డిజిటల్ ప్రపంచానికి గ్రామీణ యువతను దగ్గర చేయడమే ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఇప్పటివరకు కృత్రిమ మేధస్సు వంటి కోర్సుల కోసం హైదరాబాద్, బెంగళూరు వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు అలాంటి అవసరం లేకుండా మంథనిలోనే ఈ అవకాశాలు అందుబాటులోకి రావడం ఆనందకరమని గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆలోచనతో ఈ కేంద్రాన్ని మంథనిలో ఏర్పాటు చేయడం ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. యువత, విద్యార్థులు ఈ టాస్క్ కేంద్రాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సాంకేతిక కేంద్రాల ఏర్పాటు మంథని ప్రాంతానికి మైలురాయిగా నిలిచింది.



## గార్ల మండలంలో పర్యటించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) మే 6**

వ్యవసాయ సహకర సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రం ఎమ్మెల్యే ప్రారంభశీగార్ల గ్రామంలో ప్రసిద్ధిగాంచిన రామలయంలో జరిగిన దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గోన్న ఎమ్మెల్యే గార్ల మండలం పర్యటనలో భాగంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళపథకంలో భాగంగా గార్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిధారు మండ రజిత రవి గార్లగృహ నిర్మాణం పూర్తి అవ్వడంతో ఈరోజు వారి గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గోని రిబ్బన్ కట్ చేసిలబ్ధిధారుల కుటుంబ సభ్యులతో గృహ ప్రవేశం చేయించిగార్ల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే ఉద్ధేశంతో వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్లకొనుగోలుకేంద్రంప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హజరై ప్రారంభించిగార్ల గ్రామంలో ప్రసిద్ధిగాంచిన రామాలయంలో జరుగుతున్న నూతన దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలోపాల్గోని ప్రత్యేక పుజా కార్యక్రమాలు నిర్వహించిన ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్యవారి వెంటగార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ సర్పంచులు గంగావత్ రాంసింగ్ బానోత్ మోతిలాల్ భూక్యా రాంసింగ్ కేలోత్ వీరన్న గుగులోతు వీర్య ఉపసర్పంచులు మహమ్మద్ జారిన బేగం ఎర్రగడ్డ శ్రీను తదితరులు పాల్గోన్నారు

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఐటీడీఏ పీవో

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 06(ప్రజాతీర్పు ):**



ఐటీడీఏ పీవో మంద మకరందు బుధవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పూల మొక్కను అందజేశారు. అనంతరం ఇరువురు సమావేశమై జిల్లాలో ఐటీడీఏ పరిధిలో అమలవుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనా అంశాలపై చర్చించారు.



## ఈశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం

**రామగిరి, మే 06 (ప్రజాతీర్పు)**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో సద్గురు శ్రీ సత్య సాయి బాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా రెండు నిరుపేద కుటుంబాలకు అమృత కలశాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సత్యసాయి భజన మండలి అధ్యక్షుడు నూక రమేష్ వాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కమాన్ పూర్ మండలం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకుడు మర్కొండ సంతోష్ గౌడ్ పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈశ్వరమ్మ సేవా స్ఫూర్తిని అనుసరిస్తూ సమాజంలో నిరుపేదలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.



## పెగడపల్లి మండలంలో నూతన గృహప్రవేశాలు ప్రారంభం

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే06**

జగిత్యాల జిల్లా పెగడపల్లి నంచర్ల గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం లో తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యుల ప్రతిపాదనల ద్వారా మంజూరైన లబ్ధిదారులు గంద్ర మంజుల రమణారెడ్డి, గొర్రె నరసవ్వ లచ్చయ్య, చేయని అమ్మాయి మురళి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకుని ఈరోజు గృహప్రవేశం చేసుకోగా స్థానిక సర్పంచ్లు ఓరగల అరుణ శ్రీనివాస్ కుంటల వనజ శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాట్ల విజయభాస్కర్ లింగాల తిరుపతి పలువురు నాయకులు పాల్గొన్నారు




## నిర్మల్ పోలీస్... మీ పోలీస్

- సత్ఫలితాలు ఇస్తున్న భైంసా ప్రజావాణి
- ఫిర్యాదు దారులతో కిక్కిరిసిన భైంసా ఎస్పీ క్యాంపు ఆఫీస్
- సమస్యలను విన్నవించుకునేందుకు భారీగా పోటెత్తిన ఫిర్యాదు దారులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 06(ప్రజాతీర్పు ):**

భైంసా క్యాంపు ఆఫీస్ లో మంగళవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా ఫిర్యాదు దారులు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ను కలిసి సమస్యలను విన్నవించుకునేందుకు ప్రజలు భైంసా ఎస్పీ క్యాంపు కార్యాలయానికి పోటెత్తారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎస్పీకి తెలియజేయాలనే ఉద్దేశంతో భైంసా సబ్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల నుండి 16 మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలను విన్నవించేందుకు భైంసా క్యాంపు రావడం జరిగింది. దీంతో క్యాంపు ఆఫీస్ మొత్తం ఫిర్యాదు దారులతో నిండి పోయింది. ఈ సందర్భంగా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రతి ఒక్క ఫిర్యాదుదారుడి సమస్యను ఎంతో ఓర్పుతో, శ్రద్ధగా విని,సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే విచారణ జరిపి, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం లేకుండా పనిచేయాలని, బాధితులకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా తమ సమస్యలను నేరుగా వినిపించుకునే అవకాశం కల్పించినందుకు ఫిర్యాదుదారులు ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల కు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 06**



రైతుల ఆర్థిక అభివృద్ధికి అనుగుణంగా సంక్షేమ పథకాలు అమలు చేసి రైతు రాజుగా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని ఏఎమ్ సి చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ యార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ,ఉద్యాన, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో "రైతువారం" కార్యక్రమం నిర్వహించారు. ఆదర్శ రైతులను సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్.నజీమొద్దీన్ ఆయా గ్రామాల సర్పంచులు,ఓరుగల అరుణ,మోకినపెల్లి గోపాల్,ఎంఏఓ.శ్రీకాంత్, కోపరేటివ్ బ్యాంక్ మేనేజర్, ఏ. మహిపాల్ రెడ్డి, బ్యాంక్ సిబ్బంది. అర్జున్,మాజీ . ఏఎంసీ చైర్మన్.ఓరుగల శ్రీనివాస్,ఏఈఓ. కే.రజిత,మార్కెట్ సభ్యులు, చాట్ల భాస్కర్, దేశెట్టి లక్మిరాజం, శ్రీరాం అంజయ్య, మ్యాకల మల్లయ్య, లింగంపల్లి మహేష్ ఉప సర్పంచులు ఐకెపి సీసీ , జి. తిరుపతి,ప్యాక్స్. సిబ్బంది. హైమద్, ఆంజనేయులు, అనిల్, ప్రవీణ్,మార్కెట్ సిబ్బంది. కిషన్ రావు, శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.

# అకాల వర్షం తో రోడ్లపై చెట్లు కూలిపోవడంతో పోలీసుల అప్రమత్త చర్యలు





- ప్రజల భద్రతే లక్ష్యం...
- ఘటన స్థలాలను సందర్శించిన పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

**వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 6**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అకాల గాలి వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో చెట్లు రోడ్లపై కూలిపోయిన ఘటనలు చోటుచేసుకున్నాయి. పోలీస్ అప్రమత్తంగా ఉండి చెట్లను తొలగించి వాహనాల రాకపోకలకు, వాహనదారులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఎం. భాస్కర్, ఏసీపీ ఆర్. ప్రకాష్ కలిసి క్షేత్ర స్థాయిలో మంచిర్యాల, హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపల్లి వెళ్లే రహదారిపై పడిపోయిన చెట్లను పరిశీలించి, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు గ్రామస్తుల సహకారంతో వాటిని తొలగించడం జరిగింది. అనంతరం సీపీ, స్వయంగా దండేపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, సిబ్బందితో సమావేశమై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తిన వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. అదేవిధంగా, కోత్తూరు గ్రామ బస్టాప్ ప్రాంతంలో గోడ కూలి ఇద్దరు మృతి చెందిన ఘటన, అలాగే గంపలపల్లి గ్రామ శివారు ప్రాంతంలోని సామిల్‌లో గోడ కూలి ఇద్దరు మరణించిన సంఘటనల స్థలాలను సీపీ, సందర్శించారు. ఈ సందర్భంగా సంఘటనల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని, వాతావరణ మార్పుల సమయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

# రైతు మహాసభలను జయప్రదం చేయండి

## ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపు

**(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) మే 06**



టేకులపల్లి :అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఇల్లెందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముద్దా బిక్షం ప్రజలకుపిలుపునిచ్చారు బుధవారం నాడు టేకులపల్లి లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు దేశంలో వ్యవసాయ రంగాన్ని పాలకులు సంక్షోభంలోకి నెట్టివేస్తున్నారని రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి కార్పొరేట్ బౌలోజాతి సంస్థలకు అనుకూలమైన విధానాల అమలు చేయుటకు బిజెపి ప్రభుత్వం చూస్తోందని ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని లక్ష్యంతో అఖిలభారత ఐక్య రైతు సంఘం ప్రధాన మహాసభలు ఇల్లందులో నిర్వహిస్తున్నామని ఈనెల 11 12 13 తేదీలలో జరిగే ఈ సభలను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

వ్యవసాయ రంగం అమ్మబోతే అడవి కొనబోతే కొరివిలా తయారైందని విత్తనాలు ఎరువులు వ్యవసాయ ఉత్పత్తుల పరికరాలు విపరీతంగా పెరుగుతున్నాయని దానికి తోడు నిత్యవసర సరుకుల ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయని పెరిగిన ధరల కనుగుణంగా రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు దేశానికి అన్నం పెట్టే రైతులని కాపాడకపోతే దేశంలో ఆహార భద్రత అగమ్య గోచరంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు నేటి పాలకులు రైతుల గురించి మాయమాటలు చెప్పటమే తప్ప ఆచరణలో రైతుల నడ్డి విరిచే విధానాల అవలంబిస్తున్నారని అన్నారు ఎరువుల కొరత మార్కెట్ సమస్యలు ప్రైవేట్ వ్యాపారుల మోసాలు కలిసి ఎరువులు కల్తీ విత్తనాలు తదితర అనేక సమస్యలతో పాటు ప్రకృతి వైపరీత్యాలతో కూడా రైతులే నష్టపోతున్నారని వారు అన్నారు రైతు బ్రతుకు నిరంతరం ఆందోళనలతో కొనసాగుతోందని రైతులకు భరోసా ఇచ్చే విధానాలను తీసుకురావడంలో పాలకులు విఫలమవుతున్నారని వారు అన్నారు స్వామినాథన్ కమిషన్ సూచనలు కనుగొనగా ఎంఎస్పి చట్టం చేయాలని రైతు పంటలను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని ప్రైవేట్ వ్యాపారుల మోసాలను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు పై విషయాలను ఈ మహాసభల్లో చర్చించి దేశంలో బలమైన రైతు ఉద్యమాలను నిర్మించే లక్ష్యంతో ఈ సభలు జరుగుతున్నాయని ఈ మహాసభ సందర్భంగా ఈనెల 11న భారీ ప్రదర్శన బహిరంగ సభను ఇల్లందులో నిర్వహించనున్నామని ఈ కార్యక్రమాలను ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు నాయని రాజు ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న టేకులపల్లి మండల కార్యదర్శి డి వి చారి జరుపుల సుందర్ లింగ పాయ వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## వేములవాడ పరిధిలోని పలు రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) మే 6: వేములవాడ పరిధిలోని పలు రైస్ మిల్లులో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,**

ధాన్యం కొనుగోలు ప్రక్రియ, మిల్లింగ్ సక్రమంగా జరుగుతుందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించిన విప్.రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,మిల్లర్లు నిబంధనలు పాటించాలని స్పష్టం చేసిన ఆది శ్రీనివాస్ తూకాల్లో తేడాలు వచ్చినా, రైతులను ఇబ్బంది పెట్టినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గంగాపురిలో గార్మెంటరీ యూనిట్‌కు శంకుస్థాపన




**మంథని, మే06 (ప్రజాతీర్పు)**

ఉపాధి అవకాశాల విస్తరణకు తోడ్పడే విధంగా రూ. 7 కోట్లు 30 లక్షల వ్యయంతో నిర్మించబోయే గార్మెంటరీ యూనిట్‌కు గంగాపురి వద్ద శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ గార్మెంటరీ యూనిట్ ద్వారా స్థానిక మహిళలు, యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనే ఉపాధి అవకాశాలు సృష్టించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ యూనిట్ స్థాపనతో మంథని పరిసర ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి దోహదం కలుగుతుందని, ముఖ్యంగా మహిళా స్వయం ఉపాధి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరశైవ జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా నిరంజన్ స్వామి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 6.**



జగిత్యాల జిల్లా వీరశైవ జంగమ సమాజం ఎన్నికలు మంగళవారం నిర్వహించినట్లు ఎన్నికల అధికారి అంగడి మఠం భువనేశ్వర్ తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా గుంటి మఠం నిరంజన్ స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడు అంగడి మఠం పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి కైలాసకోటి మహేష్, కోశాధికారి పులికాంత ప్రమోద్ కుమార్, ప్రచార కార్యదర్శి మహేష్ కుమార్, కార్యవర్గం సభ్యులు అంగడి మఠం చరణ్ కుమార్ మఠం ప్రణయ్ కుమార్ మఠం వీరా ప్రసాద్ భంగిమట్టం గంగాధర్ ధూపం శివకుమార్ ఎన్నికైన వారి లో ఉన్నారు. వీరి ఎన్నికల పట్ల పట్టణ ప్రముఖులు తదితరులు హర్షం వెలిబుచ్చారు.



# తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరతో కొనుగోలు

**మంథని, మే 06 (ప్రజాతీర్పు)**

ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంథని మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని తెలిపారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ ద్వారా అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రవాణా ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లారీలు, హమాలీల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర గన్నీ బ్యాగులు, టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు రైతు సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ పర్యటనలో మంథని ఆర్డిఓ సురేష్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# భైంసా ప్రజావాణికీ భారీ స్పందన

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే ప్రజా తీర్పు భైంసా,) మే 06**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి భైంసాలో విశేష స్పందన లభించింది.జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.భైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 16 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను నేరుగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్‌కు వినిపించేందుకు క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు.దీంతో కార్యాలయం, ఫిర్యాదుదారులతో సందడిగా మారింది.ఎస్పీ డా. జి. జానకి షర్మిల ప్రతి ఫిర్యాదుదారుని సమస్యను ఓపికగా విని, వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా పనిచేయాలని,బాధితులకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు.ప్రజల సమస్యలను నేరుగా వినేందుకు అవకాశం కల్పించినందుకు ఫిర్యాదుదారులు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు కాంపిటేటివ్ పుస్తకాలను అందజేసిన రేణిగుంట్ల ప్రవీణ్



**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 6**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాళోజీ శాఖ గ్రంథాలయంలో కాంపిటేటివ్ పుస్తకాలను అందించడం జరిగింది. ఇటీవల ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా గ్రంథాలయాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్ ను కాంపిటేటివ్ ప్రిపేరవుతున్నటువంటి విద్యార్థులు గ్రంధాలయంలో కాంపిటేటర్ అందరు కూడా అప్డేట్ వర్షన్ కాంపిటేటివ్ పుస్తకాలు కావాలని కోరిన సందర్భంగా ఈరోజు వారి కోరిక మేరకు విద్యార్థులు సూచించినటువంటి పుస్తకాలను తెప్పించి గ్రంధాలయానికి డొనేట్ చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్.

# హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌లో రాజేందర్‌కు అదనపు బాధ్యతలు

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 06:**



హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సంస్థలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న కొండల రాజేందర్ కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల ఇన్‌చార్జిగా సంస్థ ఉన్నతాధికారులు నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధనలో మరింత నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు. పేదల సమస్యల పరిష్కారం, అన్యాయానికి గురైన వారికి న్యాయం కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మానవ హక్కులపై అవగాహన పెంపొందించడంతో పాటు బాధితులకు సహాయం అందించడం, సంస్థను బలోపేతం చేయడం లక్ష్యమని చెప్పారు. తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సంబంధిత జిల్లాల నాయకులు, సభ్యులు సమన్వయంతో పనిచేసి సంస్థ ప్రతిష్టను మరింత పెంచాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ కార్యాలయంలో విద్యుత్ వృధా

## అధికారుల నిర్లక్ష్యం పై స్థానికుల ఆగ్రహం



**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా,) మే 06**

వేసవి కాలంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వృధా జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు లేకున్నా ఫ్యాన్లు,బల్బులు వెలుగుతూనే ఉండటంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నమ్మలేని నిజం ఏమిటంటే, విద్యుత్ ఆదా చేయాలని ప్రజలకు సూచిస్తున్న అధికారులు,తమ కార్యాలయాల్లోనే విద్యుత్ ను వృధా చేస్తున్నారు.కుబీర్ మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో,ముఖ్యంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం మరియు మండల విద్యా వనరుల కార్యాలయంలో,పనివేళలు ముగిసిన తర్వాత లేదా అధికారులు అందుబాటులో లేనప్పుడు కూడా ఫ్యాన్లు, లైట్లు ఆన్ లోనే ఉంటున్నాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.గ్రామ పంచాయతీ స్థాయిలో విద్యుత్ వృధాను అరికట్టాలని ఆదేశాలు జారీ అవుతున్నప్పటికీ,ఉన్నత స్థాయి కార్యాలయాల్లోనే ఈ నిర్లక్ష్యం కనిపించడంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఇది అధికారుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోందని వారు విమర్శిస్తున్నారు.వేసవి కారణంగా విద్యుత్ డిమాండ్ ఇప్పటికే అధికంగా ఉంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఇలా విద్యుత్ వృధా చేయడం వల్ల రాష్ట్ర విద్యుత్ సరఫరాపై మరింత ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇది విద్యుత్ కోతలకు దారితీయవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై వెంటనే స్పందించి, ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వృధాను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు. విద్యుత్ పొదుపు అనేది అందరి బాధ్యత అని వారు గుర్తు చేస్తున్నారు.

# టీవీకేలో చేరనున్న త్రిష

## ఉప ఎన్నికలో పోటీ చేసే అవకాశం

తమిళనాడు ముఖ్యమంత్రిగా దళపతి విజయ్ ప్రమాణానికి రంగం సిద్ధమవుతున్న క్రమంలో ఆయన పార్టీ వర్గాల్లో సంచలన వార్త చక్కర్లు కొడుతున్నది. విజయ్ గర్ల్‌ఫ్రెండ్‌గా భావిస్తున్న నటి త్రిష త్వరలోనే ఆ పార్టీలో చేరనున్నట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఆమె పార్టీలో చేరి విజయ్ పోటీ చేసి విజయం సాధించిన తిరుచిరాపల్లి ఈస్ట్ నియోజకవర్గంలో పోటీ చేస్తారని తెలిపాయి. రెండు నియోజకవర్గాల్లో పోటీ చేసిన విజయ్ తిరుచిరాపల్లిని వదులుకోనున్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 6.**



లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లు త్వరిత గతిన పూర్తి చేయాలి.లి లిరేకుల షెడ్డు నిర్మాణం ఉంది స్లాబ్ వేసుకునే వారికి సైతం నిధులు మంజూరు. బేస్ మెంట్ ఉండి ఇళు కట్టుకునే వారికి,గృహ లక్ష్మీ పథకంలో బేస్ మెంట్ నిర్మాణ దశలో ఉన్న వారికి సైతం ఇందిరమ్మ ఇళ్లు పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు తో గ్రామాల్లో పండగ వాతావరణం.. జగిత్యాల పట్టణంలో4500 డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేయటం జరిగింది 3500 ఇందిరమ్మ ఇళు మంజూరు చేయగా నిర్మాణ దశలో ఉన్నాయి...అదనంగా మరిన్ని ఇండ్లను త్వరలో మంజూరు చేస్తాం లిఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి,చీర కానుకగా ఇచ్చి,గృహ ప్రవేశం లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. జగిత్యాల పట్టణ 1వ వార్డుకు చెందిన సంబు రాయలింగు లక్ష్మి దంపతులకు మరియు సంబు మల్లయ్యఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి, సారంగాపూర్ మండల కొనాపూర్ గ్రామానికి చెందిన గుండా సత్తెమ్మ చిన్న మల్లయ్యా ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై,ఆర్వపల్లి గ్రామానికి చెందిన మామిడిపల్లి జయ గంగాచారి మరియు కుడుకల జలజ రాజా లింగారెడ్డి గార్ల ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో ,కమిషనర్ సత్యప్రణవ్, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, కౌన్సిలర్ చెట్టే గంగాధర్, కోరే గంగమ్మల్లు, సలీం,స్తానిక సర్పంచులు సొల్లు సురేందర్ రమేష్ మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి రాజేందర్ రెడ్డి శేఖర్ గౌడ్ మాజీ పాక్స్ చైర్మన్ మల్లారెడ్డి,సర్పంచులు బాస మహేష్,కొలపాక రాధ రాజు,శేఖర్,బాపి రాజు, నాయకులు మల్లేష్, రెడ్డి, లక్ష్మణ్, గోపాల్, రాజేందర్, తిరుపతి, రెడ్డి ,మాణిక్య రావు,నాంపల్లి,చిన్నారెడ్డి కచు రాజమల్లు, దయాల కిష్టయ్య,,వార్డు సభ్యులు,గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అండగా ఉంటాం...వొడితల ప్రణవ్..

- ప్రమాదం జరిగిన స్థలం పరిశీలన,రైతులను ఆదుకోవాలని అధికారులకు సూచన..
- కన్నీటి పర్యంతమైన రైతులను ఓదార్చిన ప్రణవ్ బాబు..
- రైతు ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి కష్టం రానివ్వం..

**జమ్మికుంట మే 06 ప్రజాతీర్పు**

రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని, మంగళవారం నాడు వావిలాల నుండి వంతడుపుల వెళ్ళే రహదారిలో జరిగిన ప్రమాదం తెలిసిన వెంటనే అధికారులను రైతులను ఆదుకోవాలని ఆదేశించామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం నాడు ప్రమాదం జరిగిన ప్రదేశానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి రైతులతో మాట్లాడారు.ప్రమాదానికి గల కారణాలను,పంట నష్ట పోయిన తీరును రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రణవ్ ను చూడగానే రైతులు కంటతడి పెట్టగా వారిని ఓదార్చారు.ఇది పూర్తిగా రైతు ప్రభుత్వమని రైతులు అధైర్యపడవద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అధికారులకు ఫోన్ చేసి త్వరితగతిన నష్ట పరిహారం అందేలాగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామ సర్పంచ్ అర్జున్,తనుగుల గ్రామ సర్పంచ్ కిరణ్,వార్డ్ సభ్యులు,మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు మెలుగురీ సదయ్య,డైరెక్టర్లు,మండల,పట్టణ అధ్యక్షులు పరశురామ్, రమేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు,సీనియర్ నాయకులు దేశిని కోటి,రాకేష్ రెడ్డి,సాయిని రవి,పూరేళ్ళ రాకేష్,పొనగంటి మధు,నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## సెన్సెస్ వ్యక్తిగతంగా నమోదు చేసుకోవచ్చు..

### మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి

**జమ్మికుంట మే 06 ప్రజాతీర్పు**



ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న జనాభా నమోదు వ్యక్తిగతంగా నమోదు చేసుకొనే వారు ఈ నెల 10వ తేదీ వరకు అవకాశం ఉందని మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా గణన 2026-27 జనాభా నమోదు కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 11వ తేది నుండి ఎన్యూమరేట్లు మీ ఇంటికి వచ్చి జనాభా గణన నమోదు చేస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సెన్సెస్ వివరాలలో పొందుపర్చిన ప్రతి అంశాన్ని నింపి, ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం పూర్తి చేస్తారన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఈ సర్వే పూర్తి కావడానికి అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రనిధులు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పెద్దపల్లి మెగా జాబ్ మేళాలో ఎంపీ వంశీకృష్ణ ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

### యువతకు ఉపాధి దిశగా మార్గదర్శనం




**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 6**

పెద్దపల్లిలోని వెంకటపద్మ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన తెలంగాణ 99 రోజుల పాలన -- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను అందించే వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, విప్ విజయరమణరావు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్,రామగుండం మేయర్ స్వామి, చైర్మన్ మల్లయ్య , జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఇతర కౌన్సిలర్లు, గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్,హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ, మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్యాభివృద్ధి ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువత తమ ప్రతిభను మెరుగుపరుచుకొని ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇటువంటి జాబ్ మేళాలు నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ముఖ్యమైన అడుగులు అని అభిప్రాయపడ్డారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, తాము ఎంచుకున్న రంగంలో కృషి చేస్తే విజయాన్ని సాధించవచ్చని ప్రోత్సహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ కంపెనీల ప్రతినిధులతో ఎంపీ చర్చలు జరిపి, మా పెద్దపల్లి యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ జాబ్ మేళాకు పెద్ద సంఖ్యలో యువత, విద్యార్థులు హాజరై, వివిధ సంస్థలలో ఉద్యోగ అవకాశాల కోసం నమోదు చేసుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు నిర్వాహకులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నదని ఎంపీ,తెలిపారు. ఉదాహరణకు ఏటీసీ సెంటర్లు, టాస్క్ సెంటర్ల ద్వారా యువత నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకుని దేశ విదేశాల్లో ఉన్నత ఉద్యోగాలను సాధించే అవకాశాలు విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ముందుకు వచ్చిన వివిధ కంపెనీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పెద్దపల్లి ప్రాంత యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# అన్నపురెడ్డిపల్లి లో ఘనంగా వెంకటేశ్వర స్వామివారి మహా కుంభాభిషేకం

- సతీ సమేతంగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఆనందగిరి గుట్టలపై వైభవంగా అయ్యప్ప స్వామి ప్రతిష్ఠా మహోత్సవం
- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**(భూక్య సందీప్,ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) మే 06**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం అన్నపురెడ్డి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహా కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ ఆగమ శాస్త్రానుసారంగా ఈ మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ మహోత్సవానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీ సమేతంగా హాజరయ్యారు. ఆయనతో పాటు అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన కలశాభిషేకం, విశేష పూజలు, అర్చన కార్యక్రమాలలో మంత్రి పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.మహోత్సవంలో భాగంగా అగ్ని ప్రతిష్ఠతో యజ్ఞ కార్యక్రమాలు ప్రారంభమై, పుణ్యాహవాచనం, వాస్తు శాంతి, మహాసంకల్పం, విశేష హోమాలు నిర్వహించబడ్డాయి. అనంతరం కలశ స్థాపన చేసి, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పవిత్ర తీర్థ జలాలతో కుంభాభిషేకం నిర్వహించారు. ఆలయ గోపురం, విమానం, ధ్వజస్తంభం, గర్భగుడికి ప్రత్యేకంగా కుంభాభిషేకం జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, స్నపన తిరుమంజనం, అర్చనలు, అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించగా, పుష్పాలంకరణతో ఆలయం శోభాయమానంగా అలంకరించబడింది. అనంతరం మహా మంగళహారతి, తీర్థప్రసాదాల పంపిణీ, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించబడగా, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం పొందారు. అనంతరం మంత్రి చంద్రుగొండ మండలం మద్దుకూరు గుంపెనలోని ఆనందగిరి గుట్టలపై భక్తుల సహకారంతో నిర్మితమైన శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ మహోత్సవం 01 మే 2026 నుండి 06 మే2026 వరకు వేద మంత్రోచ్చారణల నడుమ ఆగమ శాస్త్రానుసారంగా నిర్వహించబడింది. ఇందులో భాగంగా అగ్ని ప్రతిష్ఠ, మహాసంకల్పం, యజ్ఞాలు, విశేష హోమాలు, కలశ స్థాపన, ప్రతిష్ఠా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీ సమేతంగా,జిల్లా కలెక్టర్ అంకిత్ తో కలసి మహోత్సవంలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం స్వామివారి అన్నప్రసాదాన్ని భక్తి శ్రద్ధలతో స్వీకరించారు. కార్యక్రమం మొత్తం భక్తి భావంతో సాగగా, ఆలయ పరిసరాలు స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో మార్మోగాయి. మహోత్సవాలు ప్రశాంతంగా, ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టాయి. భక్తులకు తాగునీరు, వైద్య సేవలు, రవాణా, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలు సమర్థవంతంగా కల్పించబడ్డాయి.ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ ట్రస్టు సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భారీ హనుమాన్ శోభాయాత్ర

- హిందూ ధర్మమే దేశానికి రక్ష మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్
- హనుమాన్ మాల ఎల్లప్పుడు ఒక ప్రణాళిక బద్ధంగా మెయింటైన్ చేయాలి ఆచార్య కపర్తి శర్మ

**జమ్మికుంట మే 06 ప్రజాతీర్పు**

హిందూ ధర్మాన్ని కాపాడాలంటే మనకు రక్షణ కోసం హనుమాన్ ఉంటాడని అలాంటి నమ్మకాన్ని వెలిబుచ్చాలంటే ఇలాంటి హిందూ యాత్రలు చేయాలని అప్పుడే ధర్మం నాలుగు పదాల నడుస్తుందని హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హనుమాన్ భారీ విగ్రహాలు, గేరెల్లా , మహిళా కోలాటాలు మహిళా వాయిద్యాలు , భర్త నాట్యం అనేక రకాల కార్యక్రమాలు లో పాల్గొన్న ముఖ్య అతిథులు మాట్లాడారు.జమ్మికుంట పట్టణంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భారీ హనుమాన్ శోభాయాత్రను ఉత్సవ సమితి నిర్వాహకులు ఆకుల రాజేందర్, పొన్నగంటి రవికుమార్, బచ్చు శివకుమార్, కడం సతీష్, సంపెల్లి సంపత్ రావు, పొన్నగంటి విష్ణు, పొనగంటి మల్లయ్య, దయ్యాల ప్రభాకర్, టంగుటూరి రాజకుమార్, సిరియాల విజయ పటేల్, ఆవుల తిరుపతి, పుట్టాల మల్లేష్, శీల జయ ప్రకాష్, పాకాల రవీందర్ రెడ్డి, చిత్రాల శ్రీనివాస్, కొండ్ల పాపయ్య, కొండ నగేష్, గర్రెపల్లి నిరూపమా, కంకణాల రమాదేవి, పొన్నగంటి శారద, ఎంసాని సమ్మయ్య, మరియు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.



## ధాన్యపు సంచులను భద్రంగా నిల్వ చేయాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 06(ప్రజాతీర్పు ):**

ధాన్యపు సంచులను భద్రంగా నిల్వ చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు గోదామును పరిశీలించారు. గోదాములో ధాన్యపు డంపింగ్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లారీలలో వచ్చిన దాన్యపు సంచులను ఎప్పటికప్పుడు భద్రంగా నిలువ చేయాలన్నారు. ఎక్కువమంది హమాలీలను నియమించుకొని వెంటవెంటనే ధాన్యపు సంచుల డంపింగ్ ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇప్పటివరకు నిల్వ చేసిన ధాన్యపు సంచుల వివరాలు, అన్లోడింగ్ కు వరుసలో సిద్ధంగా ఉన్న లారీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీపంలోనే ఏర్పాటుచేసిన వరి, మొక్కజొన్న దాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారి, మేనేజర్ లు రాజేందర్, సుధాకర్ లు, తహసిల్దార్ రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్టాలిన్‌కు రజనీకాంత్ సంఘీభావం

ప్రముఖ నటుడు రజనీకాంత్ బుధవారం డీఎంకే అధ్యక్షుడు స్టాలిన్‌ను చెన్నైలోని ఆయన నివాసంలో కలిశారు. మర్యాద పూర్వకంగా జరిగిన ఈ భేటీలో తాజా అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఓడిపోయినందుకు రజనీకాంత్ సంఘీభావం తెలియజేసినట్టు సమాచారం. గతంలో దేశ రాజకీయాల్లోని దిగ్గజ నేతల్లో ఒకరిగా స్టాలిన్‌ను రజనీకాంత్ ప్రశంసించారు. ఈ సంవత్సరం మార్చిలో టీవీకే నాయకుడు అధవ్ అర్జున మాట్లాడుతూ.. రాజకీయాల్లోకి వచ్చి వ్యవస్థను మార్చాలని రజనీకాంత్ బలంగా కోరుకున్నప్పటికీ డీఎంకే బెదిరింపుల వల్ల ఆయన ఆ పని చేయలేదని ఆరోపించారు. దీనిపై వెంటనే రజనీకాంత్ లేఖ రాస్తూ 'కాలం మాట్లాడదు..కానీ అది వేచి చూసి సమాధానం చెప్తుంది' అని వ్యాఖ్యానించారు.

# ప్రజలపై నిత్యావసర భారాలు మోపుతున్న కేంద్రం

- పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- సిపిఐ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ప్లకార్డులు, ఖాళీ సీలిండర్లతో ధర్నా

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) మే 06**



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశప్రజలకోసం కాకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుండంవల్లే సామాన్య ప్రజలపై నిత్యావసర భారాలు విపరీతంగా పెరుగుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాళీ సిలిండర్లు, ప్లకార్డులతో వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భగా కూనంనేని మాట్లాడుతూ ఆకాశాన్నంటుతున్న గ్యాస్ ధరలతో సామాన్యుడి వంటిల్లు మండుతుంటే ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నిత్యావసరాల ధరల నివారణకు చిత్తశుద్ధితో చర్యలు చేపట్టకుండా, కార్పొరేట్ శక్తుల దోపిడీకి ఎర్రతివాచీ పరుస్తున్నారని మండిపడ్డారు. ప్రజాపంపిణీ వ్యవస్థను అటకెక్కించి పేదల నోటికాడ కూడును లాగేస్తున్నారని, వెంటనే పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రాథమిక అవసరాలను హక్కుగా గుర్తించి నెరవేర్చాల్సింది పోయి, వాటిని వ్యాపార వస్తువులుగా మార్చడం సిగ్గుచేటన్నారు. దేశంలో ఇంధన కొరతపై ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళికే లేదని, ఇప్పటికైనా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా సామాన్యుడి గొంతుకై నిలబడతామని, ఈ పోరాటాలను గ్రామ గ్రామానికి ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, నాయకులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, ఎస్ కె ఫహీమ్, దీటి లక్ష్మీపతి, కె రత్నకుమారి, మునిగడప పద్మ, కార్పొరేటర్లు, కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాల ద్వారా వరిధాన్యం నుగోలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 6**



రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల, ఇందారం, షెట్ పల్లి, నర్సింగాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో తడిసిన ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి రైస్ మిల్లులకు తరలించాలని, రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుని కుటుంబానికి పి ఆర్ టి యు టి ఎస్ చేయూత

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) మే 06**

పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ,ఇటీవల అకాల మరణం పొందిన జిల్లాలోని మామడ మండలంలోని కోర్టికల్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు దివంగత అంజయ్య, గారి కుటుంబానికి పి ఆర్ టి యు టి ఎస్ క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉన్నందున 100000 రూపాయలు, చెక్కును పి ఆర్ టి యు, టీఎస్ రాష్ట్ర సంఘ పక్షాన వారి సతీమణి లక్ష్మి గారికి మరియు వారి కుమారుడు కూతురికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి నరేంద్రబాబు,మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి. రమణారావు మాట్లాడుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబానికి ఇకముందు కూడా అండగా ఉంటామని తెలియజేసినారు. వారికుటుంబ సభ్యులు అధైర్య పడకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కృష్ణ కిషోర్ మండల ప్రధాన కార్యదర్శి ఏ రాజన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్తన్న మన్మథ రెడ్డి జిల్లా కార్యదర్శి సాయన్న నిర్మల్ రూరల్ మండల అధ్యక్షులు కొబ్బయిశంకర్, ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్ నిర్మల్ అర్బన్ మండల అధ్యక్షులు బల్స గజ్జరం, పాఠశాల ఉపాధ్యాయులు గంగాధర్ జి వినేష్,మండల కార్యవర్గ సభ్యులు,సంతోష్ మరియు భూమేష్, తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి విక్రేతల అరెస్ట్

**(నారు కట్ల మధు ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా)మే 6, :**

వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమ్మదగిన సమాచారం మేరకు చెక్కపల్లి రోడ్లోని పెద్దమ్మ గుడి సమీపంలో గంజాయి విక్రయం జరగనున్నట్లు తెలిసి, ప్రత్యేక పోలీస్ బృందం ఏర్పాటు చేసి దాడి నిర్వహించబడింది. ఈ రోజు మధ్యాహ్నం సుమారు 12:40 గంటలకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ బృందం, అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు

1. జడల నాగరాజు (50 సంవత్సరాలు), నాంపెల్లి గ్రామం
2. వడిచర్ల జాన్ ప్రతాప్ రెడ్డి (60 సంవత్సరాలు), నాంపెల్లి గ్రామం

అని గుర్తించారు. వారి వద్ద నుండి:

- 160 గ్రాముల గంజాయి (అంచనా విలువ రూ. 8,000/-)
- ఒక Vivo మొబైల్ ఫోన్
- ఒక హీరో ఎఫ్ఫీ డీలక్స్ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు.

ప్రాథమిక విచారణలో నిందితులు వేములవాడకు చెందిన ఒక వ్యక్తి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి, కొంత వినియోగించి, మిగిలినదాన్ని విక్రయించడానికి ప్రయత్నించినట్లు ఒప్పుకున్నారు.ఈ ఘటనపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగించబడుతుంది. వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత మాదక ద్రవ్యాల నియంత్రణకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాల గురించి ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయగలరు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి.

## భద్రాచలం కి నూతన డిఎస్పీ

● ఎం. అరుణ్ కుమార్

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) మే 06**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజవర్గ కి నూతన డిఎస్పీగా ఎం. అరుణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. స్థానిక అధికారులతో సమావేశం నిర్వహించి మండలంలో ఇల్లీగల్ యాక్టివిటీస్ జరిగే ప్రదేశాలలో భద్రత చర్యలు ఎక్కువగా చేపట్టాలని, యువత గంజాయి కి బానిస కాకుండా మరియు గంజాయి రవాణాపై ఉక్కు పాదం మోపాలని , భద్రాచలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని , అదే కాకుండా పట్టణ ప్రజలకు కూడా కొన్ని సూచనలు డిఎస్పి అరుణ్ కుమార్ సూచించారు ఊరికి వెళ్లేవారు ఇళ్ళకి సిసి కెమెరాలు ఉండేలాగా చూసుకోవాలని, స్థానిక అధికారులకు సహకరించేలాగా ఉండాలని, మీ ఏరియాలలో అనుమానితులు ఎవరైనా కనబడితే వెంటనే భద్రాచలం పోలీస్ వారికి తెలపాలని మరి కొన్ని సూచనలు ఇవ్వడం జరిగినది.



## ఈనెల 12న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం, అవగాహన సదస్సు

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 6.**

జగిత్యాల పట్టణంలోని ఐఎంఏ భవన్‌లో మేడ్ వేవ్ క్యాన్సర్ హాస్పటల్ వారి అధ్వర్యంలో మే 12న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిర బ్రోచర్లు ను ఐఎంఏ సభ్యులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ నెల 12వ తేది న స్థానిక ఐఎన్ఏ భవన్ లో ఉచితంగా మేడ్ వే క్యాన్సర్ హాస్పటల్ వారు స్థానిక ఐఎంఏ భవన్లో ఉదయం 9 గంటల నుంచి ఉచితంగా క్యాన్సర్ కి సంబంధించిన స్క్రీన్ టెస్టను చేస్తారాని, ఇందులో అన్ని రకాల క్యాన్సర్ కి సంబంధించిన ఉచితంగా టెస్టను అలాగే. ప్రజలకు అవగాహన కల్పించడం. జరుగుతుందని అందుకు గాను జగిత్యాల పట్టణంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ యం. మోహన్ రెడ్డి, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, డాక్టర్ హారిక, డాక్టర్ మనీష్ పాల్గొన్నారు.

## చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కట్ల రవీందర్

**(నారకట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) మే 6,**



గతంలో చందుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన జి. వెంకటేశ్వర్లు డీఎస్పీగా పదోన్నతి పొంది బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో కె. రవీందర్ బుధవారం చందుర్తి సర్కిల్ కార్యాలయంలో నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా, సిబ్బంది మరియు చందుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## “మాజీ కార్పొరేటర్ అండతోనే అక్రమాలకు రెక్కలు?”

- “బోడుప్పల్ సర్కిల్‌లో నిబంధనలు కేవలం పేపర్‌పైనేనా?”
- “అధికారుల మౌనం... మాజీ కార్పొరేటర్ ప్రభావానికి నిదర్శనమా?
- బోడుప్పల్ సర్కిల్‌లో రాజకీయ అండతో అక్రమ నిర్మాణం?

**బోడుప్పల్ /మే 6 (ప్రజా తీర్పు )**



బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల కాంట సమీపంలో అనుమతులకు మించి అంతస్తులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం వివాదాస్పదంగా మారింది. స్థానికుల ఆరోపణల ప్రకారం, ఓ మాజీ కార్పొరేటర్ అండతో ఈ నిర్మాణం నిరభ్యంతరంగా కొనసాగుతోందని తెలుస్తోంది. ప్రధానంగా, అనుమతి లేని సెల్లార్ నిర్మాణం, అదనపు అంతస్తుల నిర్మాణం వంటి చర్యలు పట్టణ ప్రణాళిక నిబంధనలకు విరుద్ధంగా జరుగు తున్నాయని సమాచారం. నిర్మాణదారుల నుంచి డబ్బులు వసూలు చేసి సహకారం అందిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో జి ఎచ్ ఎం సి అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల మౌనం వెనుక రాజకీయ ఒత్తిడి ఉందా అనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. చట్టం ముందు అందరూ సమానమా? లేక ప్రభావవంతులకు మినహాయింపా? అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు ఎందుకు చూస్తూ ఉన్నారన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, అక్రమ నిర్మాణంపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నిశాంత్ రెడ్డి

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మే06**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల పంచాయితీరాజ్ శాఖ ఏఈ కేతిరెడ్డి కల్యాణ్ రెడ్డి-భాను శ్రీ గార్ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి గారు మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ గారు వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి గారు సర్పంచ్ కాసం రాజశేఖర్ గారు మాజీ ఎంపీటీసీ లంబ లక్ష్మణ్ మాజీ సర్పంచ్ లు రెవెళ్ళ సత్యనారాణ గౌడ్ చిర్ర గంగాధర్ పురంశెట్టి వెంకటేష్ నాయకులు నేరెళ్ల రాజిరెడ్డి గడ్డం తిరుపతి రెడ్డి ఉపసర్పంచ్ సంగెం తిరుపతి గడప రవి నల్ల విక్రమ్ రెడ్డి మరియు తదితరులు.

## డీఎంకేకు హ్యాండిచ్చిన కాంగ్రెస్!

అధికారంలో భాగం కోసం కాంగ్రెస్ నిస్సిగ్గుగా కప్పదాటు చర్యకు పాల్పడింది. ఇన్నాళ్లు తాము ఉంటున్న డీఎంకే కూటమిని విడిచిపెట్టి విజయ్‌కు చెందిన టీవీకేతో చేతులు కలుపుతున్నట్లు బుధవారం ప్రకటించింది. రెండు పార్టీల మధ్య పరస్పర గౌరవం, సముచిత వాటా, భాగస్వామ బాధ్యత ఆధారంగా ఈ పొత్తు ఉంటుందని తెలిపింది. కాగా, రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఐదు సీట్లను గెల్చుకుంది. ప్రస్తుతం అధికారాన్ని చేపట్టేందుకు మ్యాజిక్ ఫిగర్‌కు 10 సీట్ల దూరంలో టీవీకే ఆగిపోయిన క్రమంలో కాంగ్రెస్ ఆ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతు ఇవ్వాలంటూ టీవీకే నేత విజయ్ తమను అధికారికంగా కోరారని తమిళనాడు కాంగ్రెస్ ఇన్‌చార్జి గిరీశ్ చోదంకర్ ఎక్స్‌లో తెలిపారు. దీంతో తమిళనాడు కాంగ్రెస్ కమిటీ, కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ కలిసి టీవీకే ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని మంగళవారం జరిపిన అత్యవసర సమావేశంలో నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. బీజేపీ, దాని మిత్ర పక్షాలు నడిపే ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉండరాదన్న నిర్ణయానికి తాము కట్టుబడి ఉన్నామని, అందుకే లౌకిక ప్రభుత్వానికి మద్దతు తెలుపుతున్నామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు.

## సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్గా ధర్పల్లి చంద్రం

**సిద్దిపేట జిల్లా మే 6(ప్రజా తీర్పు ప్రతినిధి ):**



సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చేర్మేన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమిచడం చాలా సంతోషం గా ఉంది అని దర్పల్లి చంద్రం అన్నారు.జిల్లా మరియు నియోజకవర్గం కార్యకర్తలకు చాలా శుభ పరిమాణం అని చంద్రం మాట్లాలాడుతూ నియోజకవర్గంలోని ఉన్నా కార్యకర్తలకు అండగా నేనున్నాను అధైర్య పడకండి ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అనగా ఉంటుంది .నియోజకవర్గం కార్యకర్తలకు గత పది సంవత్సరాలనుండి అందుబాటులో ఉన్నాను. నేటి నుండి కూడా ప్రతి కార్యకర్త ను కాపాడుకుంటాను ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మళ్లీ రాబోవు రోజుల్లో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావడానికి నా వంతు సహాయ శక్తుల అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. నాకు సహకరించిన పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ మరియు పొన్నం ప్రభాకర్ ఉమ్మడి జిల్లా మంత్రులు అందరికి పేరు పేరు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ధర్మపురిలో లాడ్జ్ యజమానులకు పోలీసుల కఠిన మార్గదర్శకాలు

## గుర్తింపు పత్రాలు తప్పనిసరి, సీసీ కెమెరాల ఏర్పాటు పై దృష్టి

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మే 06**



జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ పరిధిలోని లాడ్జ యజమానులతో ధర్మపురి పోలీసు వారు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ధర్మపురి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామ్ నరసింహా రెడ్డి మాట్లాడుతూ పట్టణ భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా లాడ్జ్ యజమానులు తప్పనిసరిగా అనుసరించవలసిన మార్గదర్శకాలను ఈ సందర్భంగా వివరించారు. లాడ్జలలో గదులు కేటాయించే ముందు ప్రతి అతిథి నుండి ఆధార్ కార్డు లేదా ఇతర చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా సేకరించి, వాటి వివరాలను రికార్డు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, లాడ్జ ప్రాంగణమంతటా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, అవి నిరంతరం సక్రమంగా పనిచేసే విధంగా నిర్వహించాలని ఆదేశించారు ఈ మార్గదర్శకాలను పాటించని యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులకు గదులు కేటాయించడం వలన నేరాలకు అవకాశం ఏర్పడే ప్రమాదం ఉన్నందున, లాడ్జ్ యజమానులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇంకా ఈ సమావేశంలో ధర్మపురి పట్టణ ప్రాంత ప్రతినిధులు, లాడ్జ్ ఓనర్లు, అధికారులు పోలీసు వారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న లాడ్జ్ యజమానులు పోలీసు శాఖ సూచనలను కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

## రైతులు పండించిన పంటను
# పూర్తిగా కొనుగోలు చేస్తాము

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

**సిద్ధిపేటజిల్లా మే 6(ప్రజా తీర్పు ప్రతినిధి )**



బుదవారం చేర్యాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ, చేర్యాల మండలం వేచరేణి గ్రామం, కొమురవెల్లి మండల కేంద్రంలోని వరి ధాన్య కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనికి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ లో మక్కలు, వరి ఒకే సారి మార్కెట్ వస్తుందని చేర్యాల చుట్టుపక్కల నుండి కాకుండా జనగాం జిల్లా బచ్చన్నపేట, నర్మేట మండలాల నుండి మక్కలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ- చేర్యాల వస్తుందని అందుకే కొనుగోలులో ఇబ్బందులు తలెత్తుతున్నాయని 3 రోజుల్లో అన్ని ఇబ్బందులు తొలగిపోతాయని అప్పటి వరకూ రైతులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. వరి మీకు దగ్గరలోని గ్రామాల సెంటర్ లో అమ్ముకోవాలని సూచించారు. సెంటర్ లో గన్నీలు, హమాలీ, కంటాల, లారీల కొరత లేకుండా కొనుగోలు సజావుగా జరపాలని ఏ ఏం సి ఛైర్మన్ మరియు సిబ్బందిని ఆదేశించారు. వేచరేణి గ్రామంలో ఎక్కువ మొత్తంలో ధాన్యం ఉందని లారీల కొరత ఉందని రైతులు తెలపగా లారీలలో కాకుండా అందుబాటులో ఉన్న ట్రాక్టర్, ఇతర వాహనాలలో నింపి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. గతంలో ట్రాక్టర్ లలో ధాన్యం తరలించిన డబ్బులు రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేయగా డిఏం సివిల్ సప్లై ఫోన్ లో మాట్లాడి ఎందుకు రాలేదని ఆరా తీసి తప్పకుండా డబ్బులు వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తేమ శాతం వచ్చి తాలు తిస్తేనే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని, సెంటర్ లో అన్ని సౌకర్యాలు ఉండాలని పాడి క్లీనర్, కంతాల రిపేర్లు చేయించుకోవాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. రైతులు పండించిన పంటను పూర్తిగా కొనుగోలు చేస్తామని, కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పని చేస్తుందని తెలిపారు.



## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో " రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

- రసాయన ఎరువుల వాడకం తగ్గింపు
- పంట మార్పిడి పై అవగాహన జీవ ఎరువుల వాడకంపై లాభాలు.

**(వంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) మే 6.**

మాసాయిపేట్ మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం రోజున ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వావిద్యాలం వారి ఆధ్వర్యంలో జరుగుతున్న "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం బొమ్మరం, పోతంపల్లి,అచ్చంపేట గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే. సురేష్ , హారిక (ప్రధాన శాస్త్రవేత్త నీటి నిర్వహణ విభాగం,) మాట్లాడుతూ పంటలలో రసాయన ఎరువుల వినియోగం తగ్గించి జీవ ఎరువులు వాడకం గూర్చి వివరించడం జరిగింది. వాన కాలంలో సన్న రకాల సాగు చేయాలని సూచించ నైనది . పంట మార్పిడి చేయడం వల్ల భూసారం మెరుగు పడుతుందని ,నెల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. , నీటి ఆదా చేయడం గూర్చి తెలిపారు. డాక్టర్ హారిక శాస్రవేత (హార్టికల్చర్ విభాగం,) కూరగాయలు, పండ్ల తోటలు పెంపకం గురించి అవగాహన కల్పించడం జరిగింది. బొమ్మరం లో శాస్రవేత్త విజయ లక్ష్మీ సమగ్ర పంటలా యాజమాన్యం గురించి చర్చించడం శాస్రవేత్త సుజాత సమతుల్య ఎరువుల వాడకం గూర్చి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతంపల్లి గ్రామ సర్పంచ్ మాధవ రెడ్డి , బొమ్మరం సర్పంచి రమేష్ ,అచ్చంపేట సర్పంచ్ రేణుక ,అలాగే ఉప సర్పంచ్ స్వామి ,వార్డు మెంబెర్స్, వ్యవసాయ అధికారి కవిత , ఏ ఈ ఓ రజిత, అశోక్ పంచాయతీ కార్యదర్శిలు మరియు రైతులు పాల్గొన్నారు.




## అడ్వకేట్ వరుకోలు రాజలింగంకు మెడియేటర్‌గా గుర్తింపు

**సిద్దిపేట మే 6,(ప్రజా తీర్పు ప్రతినిధి )**

సిద్దిపేటకు చెందిన అడ్వకేట్ వరుకోలు రాజలింగం తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన మెడియేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేసి సర్టిఫికెట్ ను జిల్లా న్యాయమూర్తి సాయి రమాదేవి చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ( డి ఎల్ ఎస్ ,ఏ )సిద్దిపేట ద్వారా ప్యానల్ మెడియేటర్‌గా నామినేట్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజలింగం మాట్లాడుతూ, మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను శాంతియుతంగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ ప్రయాణంలో తనకు సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు న్యాయవాదులు, మిత్రులు అభినందనలు తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి మండల్ అధ్యక్షులు యాదిష్ ఉపాధ్యక్షులు యాదగిరి

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.06**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రంలోని కుమ్మరి రాములు కుమార్తె వివాహానికి ముఖ్య అతిథిగా... బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యాదేశ్, మరియు మండల ఉపాధ్యక్షులు అమీర్పేట యాదగిరి, వర్కల పాండు, నూతన వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సుఖసంతోషాలతో పిల్లాపాపలతో దంపత జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దటమే లక్ష్యం: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

- గున్ గల్, గడ్డమల్లయ్యగూడెం గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- కాంగ్రెస్ లో చేరిన గడ్డమల్లయ్యగూడెం సర్పంచ్ మంగజంగయ్య

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.06**



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చినా. 9ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇబ్రహీం పట్నం ప్రాంతం అభివృద్ధిలో వెనకబ డిందని..... తన నియో జకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దటమే లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. యాచారం మండలం గున్ గల్, గడ్డమల్లయ్యగూడెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. రూ. 1.20కోట్లతో చేపట్టిన రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి కార్యక్రమాలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా గడ్డమల్లయ్యగూడెం సర్పంచ్ మంగాజంగయ్య ఎమ్మెల్యే మల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. మల్ రెడ్డి రంగారెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులైనందునే ఆయన వెంట నడిచేందుకు సిద్ధమైనట్లు వారు తెలిపారు. రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధికి కావాల్సిన నిధులను అడిగిన వెంటనే మంజూరు చేస్తున్నట్లు చెప్పిన ఎమ్మెల్యే.... ప్రజాప్రభుత్వంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.



## దళిత వర్గాలపై వివక్ష చూపితే ఉపేక్షించేది లేదు...

**అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షుడుగా బోయిని విజయ్ కుమార్ ఎన్నిక...**

**చిగురుమామిడి మే 06 (ప్రజా తీర్పు)**

నవాబుపేట గ్రామ రి.నెం:1033/77 అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. ఈ నెల 1వ తారీఖున అధ్యక్షుడు బోయిని సంపత్ పూలే ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడు పదవికి ఇద్దరు సభ్యులు పోటీపడగా ఎన్నిక నిర్వహించడంతో బోయిని విజయ్ కుమార్ ఈ ఎన్నికలో గెలుపొందాడు. ఇదిలా ఉండగా బుధవారం పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడుగా సుద్దాల రవీందర్,ప్రధాన కార్యదర్శి బోయిని సతీష్,కార్యదర్శి మట్టెల విజయ్,సహాయ కార్యదర్శి బోయిని శంకర్,గుండె బాబు,కోశాధికారి గడిపే సాగర్,సహాయ కోశాధికారి ఎడెల్లి బాబు,బోయిని శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శి బోయిని సంపత్ పూలే,రాజు,శ్రావణ్ నాస్తిక్,బెజ్జంకి సంజీవ్,ప్రచార కార్యదర్శి ఎనగందుల గణేష్,మట్టెల శివ, బోయిని శ్రీకాంత్,రాం చరణ్,కార్యవర్గ సభ్యులు కాశపాక పెద్ద సంపత్,ఎడెల్లి హనుమంత్,బోయిని రాం లక్ష్మణ్,శరయ్య, రాజయ్య,సంపత్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బోయిని విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోనే కానీ మండలంలోనే కానీ దళిత సామాజిక వర్గాల ప్రజలను కుల వివక్ష,అంటారనితనంతో ఇబ్బందులకు గురి చేస్తే రాజ్యాంగ స్పూర్తితో ఎంతటి పోరాటానికైనా వెనుకాడమన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సమానత్వంతో సంఘటితమై కలిసి ముందుకురావాలని,రాజ్యాంగాన్ని చట్టాలను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు మెంబర్ బోయిని వేణు గోపాల్,బీఎస్పీ నియోజకవర్గ నాయకుడు బోయిని బాబు,ఎంఆర్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని సతీష్,అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు బోయిని ఆదిమల్లయ్య,సదయ్య,మనోజ్ కుమార్,శ్రీనివాస్, ల,చంద్రం,బాబు,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కాశపాక పెద్ద సంపత్,శంకర్,సంపత్, సుంకే సుధాకర్,అయిలపాక సాగర్, ఎడెల్లి బాబు,దొణుగు సతీష్,రాజశేఖర్, మ్యాకల సురేష్, అజయ్, సతీష్,రవి పాల్గొన్నారు.




## వచ్చే ఏడాది నుంచి విద్యార్థులకు అల్పాహారం

- 2026-27 నుంచి అమలుకు రూ.400కోట్లు ఖర్చు
- ప్రీప్రైమరీ నుంచి ఇంటర్ వరకు అమలు: కేఎల్ఆర్
- పేద విద్యార్థులకు కడుపునిండా టిఫిన్, మధ్యాహ్న భోజనం

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.06**

వచ్చే విద్యాసంవత్సవరం (2026- 27) ప్రీమైమరీ నుంచి ఇంటర్మీయట్ విద్యార్థుల వరకు ఉదయం అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు. దీనివల్ల మహేశ్వరం నియోజకవర్గంలోని వేలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులకు కడుపునిండా ఉదయం అల్ఫాహారం, మధ్యాహ్న భోజనం అందుతుందని కేఎల్ఆర్. తెలిపారు. కందుకూరు మండలం 54, మహేశ్వరం మండలం 54, బాలాపూర్ మండలంలో 38 పాఠశాలతోపాటు 3 ఇంటర్మీడియట్ కాలేజీలు ఉన్నాయి. ఆర్కేపురం, సరూర్ నగర్ డివిజన్లల్లో ఉన్న బడుల్లో చదివే పేద విద్యార్థులకు మంచి పౌష్ఠికాహారం అందనుందని మాజీ లెక్చరర్ కేఎల్ఆర్ హర్షం వ్యక్తం చేశారు. పాలు, రాగి జావా, ఉప్మా, వెజ్ బిర్యానీ, కిచ్చిడీ, పులిహోరా, పూరీలు రోజూ ఒక ఐటెంను వడ్డించాలని ప్రభుత్వం నిర్ణయించిందని కిచ్చెన్న తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 25వేల పాఠశాలల్లో దాదాపు 18 లక్షల మంది విద్యార్థుల కోసం రూ.400 కోట్లు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఖర్చు చేయనున్నట్లు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు. ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకానికి రూ.360 ఖర్చు చేస్తుందని గుర్తు చేశారు. కేఎల్ఆర్. ట్రస్ట్ ద్వారా బడుగు, బలహీన వర్గాలకు లీడ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా ఇప్పటికే లక్షలాది మంది పేద విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందిస్తుంది. ప్రభుత్వానికి సైతం విద్యార్థుల ఇబ్బందులను నివేదిక రూపంలో అందజేస్తుంది.

## రికార్డుస్థాయికి ఎగుమతులు



దేశీయ ఎగుమతులు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను గూడ్స్, సర్వీసెస్ ఎగుమతులు 4.59 శాతం వృద్ధితో 863.11 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ ఎగుమతులు పుంజుకోవడం విశేషమని పేర్కొంది.

## హోండా కార్లపై 2 లక్షల డిస్కౌంట్

ప్రముఖ కార్ల సంస్థ హోండా తన మాడళ్లపై ప్రత్యేకంగా డిస్కౌంట్‌లో అందిస్తున్నది. ప్రస్తుత నెలలో మాత్రమే అందుబాటులో ఉండనున్న ఈ ఆఫర్ కింద రూ.2.12 లక్షల వరకు రాయితీ ప్రకటించింది. ఈ ఆఫర్ అమేజ్, సిటీ మాడళ్లకు వర్తించనున్నదని పేర్కొంది. ఈ నెల 31 వరకు మాత్రమే అందుబాటులో ఉండనున్న ఈ ఆఫర్ కింద నగదు డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ బోనస్, కార్పొరేట్ ప్రయోజనాలు కల్పిస్తున్నది. హోండా ఎలివేట్‌పై అత్యధికంగా రూ.2.12 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు పొందవచ్చునని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఈ కారు రూ.11.60 లక్షల ప్రారంభ ధరతో లభించనున్నది. అలాగే హోండా సిటీపై రూ.1.56 లక్షల రాయితీ ఇస్తున్న సంస్థ..అమేజ్‌పై రూ.67 వేల ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది.

# పసిడి పరుగో..పరుగు.. ఒకేరోజు రూ.2,500 పెరిగిన తులం ధర



బంగారం ధరలు మళ్లీ ప్రియమయ్యాయి. గత కొన్నిరోజులుగా తగ్గుతూ వచ్చిన పుత్తడి బుధవారం భారీగా పెరిగింది. అంతర్జాతీయ రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో క్రూడాయిల్ ధరలు దిగిరావడంతో అతి విలువైన లోహాలకు ఎనలేని డిమాండ్ నెలకొన్నది. దీంతో దేశ రాజధాని న్యూఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర ఒకేరోజు రూ.2,900 ఎగబాకి రూ.1.55 లక్షలకు చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లో కూడా గోల్డ్ ధర రూ.2 వేల పైగా ఎగబాకింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.2,130 అందుకొని రూ.1,51,310 పలికింది. అలాగే 22 క్యారెట్ గోల్డ్ ధర రూ.1,560 అందుకొని రూ.1,38,800కి చేరుకున్నది. బంగారంతోపాటు వెండి పరుగులు పెట్టింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి ఏకంగా రూ.7 వేలు అధికమై రూ.2.54 లక్షలకు చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లో కిలో వెండి రూ.5 వేలు ఎగబాకి రూ.2.70 లక్షలుగా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 134.34 డాలర్లు అందుకొని 4,702.84 డాలర్లకు చేరుకోగా, వెండి 4 డాలర్లు అధికమై 77.66 డాలర్లకు చేరుకున్నది.

# కారుణ్య నియామకాలు చేపట్టి ఉద్యోగాలిచ్చి ఉపాధి కల్పించిన ఉస్మానియా యూనివర్సిటీ

- కారుణ్య ప్రాతిపదికన నియామక పత్రాలను అందజేసిన ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) మే, 06:**



తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యమాల గడ్డ ఉస్మానియా విశ్వవిద్యాలయం. కుటుంబ సభ్యులను కోల్పోయి దుఖంలో ఉన్న కుటుంబాల సంక్షేమం పట్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం తన నిబద్ధతను చాటుకుంది. సర్వీస్ లో ఉండగానే అకాల మరణం చెందిన ఉద్యోగుల కుటుంబాల్లో అర్హులైన ఒక్కొక్కరికి కారుణ్య నియామకాలు చేపట్టింది. ముగ్గురు ఉద్యోగుల కుటుంబాల్లో తిరిగి భరోసా కల్పిస్తూ.... ముగ్గురు వ్యక్తులకు కారుణ్య ప్రాతిపదికన నియామక పత్రాలను పరిపాలనా భవన్ లో ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం అందజేశారు. జి. శ్రీకాంత్... ఆఫీస్ సబార్డినేట్ గా, కె. ప్రసాద్... జూనియర్ అసిస్టెంట్ గా, శ్రీమతి పి. శ్వేత.... జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ పాలనా విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం మాట్లాడుతూ.. మరణించిన ఉద్యోగుల కుటుంబాలను సకాలంలో ఆదుకోవడానికి విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. కొత్తగా విధుల్లో చేరిన వారు క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తూ విశ్వవిద్యాలయ ఖ్యాతిని పెంపొందించడంలో తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, జాయింట్ రిజిస్ట్రార్ మరియు ఇన్-ఛార్జ్ ఫైనాన్స్ ఆఫీసర్ వై. నీరజ పాల్గొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక సంస్థలో తమ వృత్తిపరమైన ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న కొత్త సిబ్బందికి వారు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన ప్రజా సంబంధాల అధికారి (సి పి ఆర్ ఓ) ఉస్మానియా విశ్వవిద్యాలయం



## ఐఎన్‌టీయూసీలో భారీ చేరికలు

**గోదావరిఖని మే 6,( ప్రజాతీర్పు):**

ఆర్జీ-2 ప్రాంతంలో ఐఎన్‌టీయూసీ (ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్)లో కార్మికుల భారీ చేరికలు చోటుచేసుకున్నాయి. ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి డా. జనక్ ప్రసాద్ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, సీఐటీయూ కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ కార్మికులు పెద్ద సంఖ్యలో సంఘంలో చేరారు. ఈ సందర్భంగా డా. జనక్ ప్రసాద్ కార్మికులకు ఐఎన్‌టీయూసీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంట్రాక్ట్ మరియు బాహ్య సేవల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కార్మికుల హక్కుల సాధనలో ఐఎన్‌టీయూసీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్జీ-2 కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ కార్మిక సంఘ కార్యదర్శిగా లక్ష్మీనారాయణను నియమించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సీనియర్ ఉపాధ్యక్షుడు ధర్మపురి, ప్రధాన కార్యదర్శి వికాస్ కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులు దాస్, సదానందం, కొత్త సత్యనారాయణ రెడ్డి, ప్రాంతీయ ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి శ్రీనివాస్, ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం కృష్ణ, ఆర్జీ-3 కాంట్రాక్ట్ సంఘ నాయకులు కిరణ్ రెడ్డి, కేంద్ర కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే లక్ష్మీనారాయణ, భూమయ్య, రాములు, ముస్తఫా, సాగర్, అయిలయ్య, సదానందం, యూసుఫ్, రాజు, నరసింహులు, తిరుపతి, రవీంద్ర, అన్వర్ తదితరులు ఐఎన్‌టీయూసీలో చేరారు. ఈ చేరికలతో ఆర్జీ-2 ప్రాంతంలో ఐఎన్‌టీయూసీ మరింత బలోపేతం అయిందని నాయకులు పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం సంఘం ఆధ్వర్యంలో మరింత ఉద్యమాలు చేపడతామని తెలిపారు.



## రైజర్స్ టాప్ షో.. పంజాబ్‌పై విజయం

- ఉప్పల్‌లో దుమ్మురేపిన హైదరాబాద్
- పాయింట్ల పట్టికలో అగ్రస్థానం

మొదట బ్యాటర్ల మెరుపులు, తర్వాత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో సొంత వేదికపై సన్‌రైజర్స్ హైదరాబాద్ దుమ్మురేపింది. ఇటీవలే కోల్‌కతా చేతిలో ఓడినా మూడు రోజుల వ్యవధిలోనే బలంగా పుంజుకోవడమే గాక పంజాబ్ కింగ్స్‌ను మట్టికరిపించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానాని (14 పాయింట్లతో)కి ఎగబాకింది. బుధవారం ఇరుజట్ల మధ్య ఉప్పల్‌లో పూర్తి ఏకపక్షంగా సాగిన పోరులో సన్‌రైజర్స్.. ప్రత్యర్థిని 33 పరుగుల తేడాతో చిత్తుచేసింది. మొదట హెన్రిచ్ క్లాసెన్ (43 బంతుల్లో 69, 3 ఫోర్లు, 4 సిక్స్‌లు), ఇషాన్ కిషన్ (32 బంతుల్లో 55, 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) అర్ధ శతకాలతో విరుచుకుపడటంతో నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 235 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఛేదనలో కింగ్స్.. 20 ఓవర్లలో 202/7కే పరిమితమైంది. కూపర్ కనోలి (59 బంతుల్లో 107 నాటౌట్, 7 ఫోర్లు, 8 సిక్స్‌లు) శతకం బాదినా తన జట్టును గెలిపించుకోలేకపోయాడు. కమిన్స్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక ఈ సీజన్‌లో హైదరాబాద్‌కు ఇది ఏడో విజయం కాగా కింగ్స్‌కు హ్యాట్రిక్ పరాభవం.

### కింగ్స్ మళ్లీ డీలా..

23/3.. కొండంత లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో 3.3 ఓవర్లకు పంజాబ్ స్కోరిది! ఛేదన తేలికేమీ కాదని తెలిసినా అయ్యర్ సేన ఏ దశలోనూ ఆ దిశగా సాగలేదు. ఈ సీజన్‌లో అద్భుతమైన ఆటతీరుతో ప్రత్యర్థుల బౌలింగ్ లైనప్‌ను చీల్చి చెండాడుతున్న ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్ (3), ప్రియాన్ష్ (1) తేలిపోవడం ఆ జట్టును దెబ్బతీసింది.

# వెయ్యి కార్లు, 250 బస్సుల్లో జన సమీకరణ

- మోదీ సభకు కరీంనగర్ నుండి అత్యధిక సంఖ్యలో జనాన్ని తరలించడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టి
- గత నాలుగు రోజులుగా కరీంనగర్ లో మకాం
- పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులతో మంతనాలు
- మండలాలు, గ్రామాల వారీగా జనాన్ని రప్పించేలా ఏర్పాట్లు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 6**



ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈనెల 10న సికింద్రాబాద్ లోని పరేడ్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభను భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. చుట్టు పక్కల జిల్లాల నుండి భారీ ఎత్తున జనాన్ని సమీకరించే పనిలో నిమగ్నమైంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో జన సమీకరణ చేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. గత నాలుగు రోజులుగా కరీంనగర్ లోనే మకాం వేసి ఇతర కార్యక్రమాలను పక్కనపెట్టి పార్టీ నేతలతో జన సమీకరణపై సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల వారీగా వార్డు సభ్యులు, ఉప సర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు. మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. మరోవైపు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లతోనూ మీటింగ్ లు నిర్వహించారు. జిల్లాల వారీగా మండలాల అధ్యక్షులతో, జిల్లా అధ్యక్షులతోనూ భేటీ అయ్యారు. గ్రామాలు, మండలాలు, మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల వారీగా జన సమీకరణ లక్ష్యాన్ని నిర్దేశించారు. మండలాల వారీగా జన సమీకరణపై ఇంఛార్జీలను నియమించారు. అలాగే మోదీ సభకు జన సమీకరణ విషయంలో రాష్ట్ర నాయకత్వం జిల్లాల వారీగా ఇంఛార్జీలుగా నియమించిన సంగతి తెలిసిందే. అందులో భాగాం కరీంనగర్ జిల్లా ఇంఛార్జీగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, సిరిసిల్ల జిల్లా ఇంఛార్జీగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి సైతం జిల్లాల వారీగా పార్టీ నేతలతో మీటింగ్ నిర్వహించారు. మండలాల వారీగా ఎన్ని బస్సులు కావాలి? ఎన్ని కార్లు కావాలనే వివరాలను నేతల నుండి వివరాలు తీసుకున్నారు. జిల్లాలు, మండలాలు, గ్రామాల వారీగా నేతల నుండి తీసుకున్న వివరాల ప్రకారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఏకంగా వెయ్యి కార్లు, 250 బస్సులను ఏర్పాటు చేసి వేలాది మందిని మోదీ సభకు తరలించాలని నిర్ణయించారు. దీంతోపాటు మోదీ సభకు తరలివచ్చేందుకు చాలా గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు పార్టీ నేతల నుండి సమాచారం రావడంతో వారికి రవాణా, మంచి నీళ్లు, భోజన సదుపాయలు కల్పించి మోదీ సభకు తీసుకురావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ సభకు జన సమీకరణ విషయంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అగ్రస్థానంలో నిలిచేలా జనాన్ని సమీకరించాలని సూచించారు. మరోవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రేపటి నుండి సికింద్రాబాద్ లోనే మకాం వేయనున్నారు. పరేడ్ గ్రౌండ్ బహిరంగ సభకు సిటీ నుండే భారీ త్తున జనాన్ని సమీకరించడంపైనే ప్రత్యేక దృష్టి సారించనున్నారు. అందులో భాగంగా సిటీ నుండి బారీగా జనాన్ని తరలించేలా ప్రణాళిక రూపొందించారు. రేపు ఉదయం 11 గంటలకు ముషీరాబాద్ అసెంబ్లీ నేతలతో బర్కత్ పురాలోని సిటీ కార్యాలయంలో భేటీ కానున్నారు. ఈ సమావేశానికి ఓబీసీ జాతీయ మోర్చా అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ లక్ష్మన్ సైతం హాజరుకానున్నారు. అలాగే సాయంత్రం 5 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ మైదానంలోని సురభి గార్డెన్స్ లో ముఖ్య కార్యకర్తలతో సమావేశం కానున్నారు. ఎల్లుండి పార్టీ కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. సాయంత్రం పాదయాత్ర ద్వారా ఇంటింటికీ వెళ్లి సభకు ఆహ్వానించేలా షెడ్యూల్ రూపొందించారు. మరోవైపు సిటీలోని బీజేపీ మహిళా మోర్చా కార్యకర్తలు, నాయకులంతా తమ తమ డివిజన్ల పరిధిలో ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి మోదీ సభకు ఆహ్వానించాలని సూచించారు.

## ఈటెల సమక్షంలో బిజెపిలో చేరిన టీఆర్పీఎస్ అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని సత్యనారాయణ

- రైతు సమస్యలపై మరింత శక్తివంతంగా పోరాటం కొనసాగిస్తాం: ఈటెల
- రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే శక్తి బీజేపీకే ఉంది: భవాని

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) మే,06:**



తెలంగాణ రాష్ట్రంలో రైతుల హక్కుల కోసం పోరాడుతూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ( టీఆర్పీఎస్ ) అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ జవహర్ నగర్ బిజెపి అధ్యక్షులు కమల్ ఆధ్వర్యంలో బుధవారం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. భవాని సత్యనారాయణ చేరికతో పార్టీకి మరింత బలం చేకూరుతుందని, రైతుల సమస్యలపై మరింత శక్తివంతంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. రైతు సమాజానికి న్యాయం జరిగేలా బీజేపీ కట్టుబడి ఉందని ఆయన అన్నారు. అనంతరం భవాని మాట్లాడుతూ.. రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపగల శక్తి నరేంద్ర మోడీ నాయకత్వంలో నడుస్తున్న బీజేపీకి మాత్రమే ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తనను ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

- ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల,
- కరీంనగర్ కాంగ్రెస్ శ్రేణుల హర్షం

**కోహెడ మే 6 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రాష్ట్ర ప్రభుత్వం నేడు పలు రాష్ట్ర కార్పొరేషన్‌లకు చైర్మన్లు, వైస్ చైర్మన్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ హౌస్ ఫెడ్ చైర్మన్ మాజీ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని మున్నూరు కాపు కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమించారు. బొమ్మ శ్రీ రామ్ చక్రవర్తి నియామకం పట్ల కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మున్నూరు కాపు సామాజిక వర్గం హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాజీ శాసనసభ్యులు స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ కుమారుడైన శ్రీరామ్ చక్రవర్తికి రాజకీయ, సామాజిక రంగాల్లో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్గా , హౌస్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా, మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం కరీంనగర్ గౌరవ అధ్యక్షులుగా, మున్నూరుకాపు సంఘమ్ కరీంనగర్ గౌరవ అధ్యక్షులుగా, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ సభ్యులుగా, హుస్నాబాద్ నియోజకవర్గం నుండి పిసిసి సభ్యులుగా, టీపీసీసీ డిజిటల్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో 37వేల మంది సభ్యులను చేర్పించిన క్రియాశీల నాయకుడుగా మంచి గుర్తింపు ఉంది. 53 సంవత్సరాల శ్రీరామ్ బిఈ, ఎల్ ఎల్ పూర్తి చేశారు. సామాజిక న్యాయానికి కట్టుబడి బీసీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్‌కు సమర్థుడైన నాయకుడిని చైర్మన్‌గా నియమించడం శుభపరిణామమని పలువురు కాంగ్రెస్ నేతలు, మున్నూరు కాపు సంఘం నాయకులు అన్నారు. మున్నూరు కాపు విద్యార్థుల కోసం హాస్టల్ నిర్వహిస్తూ, సామాజిక సేవలో చురుకుగా ఉన్న శ్రీరామ్ చక్రవర్తి నియామకంతో మున్నూరు కాపు కులస్తులకు విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామకం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ కు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తితో పాటు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆవులను వధించకండి చట్టాలను గౌరవించండి

- దేశ సమైక్యత, సమగ్రత కోసం నిషేధాజ్ఞలు ఉల్లంఘించవద్దు
- మజ్లీస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 06**



దేశంలోని చట్టాలను గౌరవిస్తూ, దేశ సమైక్యత, సమగ్రత కోసం ఆవులను వధించకూడదని, ప్రభుత్వం నిషేధం విధించినపుడు, నిషేధాజ్ఞలు అమలులో ఉన్నప్పుడు నిబంధనలు ఉల్లంఘించకూడదని మజ్లీస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రేకుర్తి మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ ప్రిన్సిపాల్ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ యావత్తు ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. బుధవారం ముఫ్తి ఘియాస్ మాట్లాడుతూ త్వరలో పవిత్ర బక్రీద్ మాసం రాబోవుతుందని, బక్రీద్ మాసంలో ఖుర్బానీ (బలి) ఇచ్చే జంతువుల్లో ఆవులను వధించకూడదని, ఇది చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి సున్నిత విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇస్లాం ధర్మం ప్రకారం మనం చేసే పనులు, కార్యక్రమాలతో సమాజంలో నివసించే ఇతర ధర్మం ప్రజల మనోభావాలకు ఇబ్బంది కలుగకుండా ఉండాలని, ఆవిధంగా జీవించాలని మహానీయ మహమ్మద్ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారని పేర్కొన్నారు. ఇస్లాం సంస్కృతి, సాంప్రదాయలకు పెట్టింది పేరని, ఇస్లాంకు విరుద్ధంగా ప్రవర్తించడానికి వీలు లేదన్నారు. బక్రీద్ లో పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని కోరారు. బక్రీద్ మాసం దృష్ట్యా గోవులను ఈనెల రోజుల పాటు వార సంతల్లో విక్రయించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, గో రక్షకుల ముసుగులో చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ లకు విజ్ఞప్తి చేశారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020